ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-369

File Copy
Information and Publications, Hyd. A.P.
111424

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	38-00	40-00
ఆరు నెలలకు	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

డిస్ప్లేయిడ్ 249 సెం.మీ. వరకు	సెం.మీ. 1	1-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	...	1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ	...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.	...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 ; సంచిక 189 ★ సికింద్రాబాద్ 13-4-1966 బుధవారం ★ 6 పేజీలు: 8 పైసలు

జూలైలోగా నాగార్జున సాగర్ కుప్రధాని ఇందిర ప్రారంభోత్సవం

ఆహ్వానాన్ని అంగీకరించినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

అనకట్ట స్థలంలో నెహ్రూ, శాస్త్రి విగ్రహాలను ఆవిష్కరించనున్నట్టు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

జూన్ నెలాఖరున లేదా జూలై ఆరంభంలో ప్రధాని ఇందిరా గాంధీ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విలేకరులకు చెప్పారు.

వ్యవసాయాభివృద్ధిపై ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీలో ఉన్నప్పుడు ప్రధానిని కలుసుకొని ఈ సమావేశంలో పాల్గొనవలసినదిగా ఆహ్వానించారు.

బహాదూర్ లాల్ శాస్త్రి శంకుస్థాపన చేసిన ఈ భారీ బహుళార్థసాధక ప్రాజెక్టుకు లాల్ బహాదుర్ శాస్త్రి ప్రారంభిస్తారని అనుకోవాలన్నారు.

వరకొండు సంవత్సరాలక్రితం పని ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ప్రథమ దశ నిర్మాణం పూర్తయినది. దీనికి 140 కోట్ల రూపాయలు ఖర్చయినాయి. ఈ సంవత్సరం జూన్ నెలనుండి కోటల 50వేల ఎకరాలకు నీరందుబాటులోనున్నాయి.

ప్రాజెక్టు స్థలంలో నెహ్రూ, శాస్త్రి విగ్రహాలను ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించినదని, వాటిని ప్రధాని ఆవిష్కరించగలరని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. నెహ్రూ విగ్రహాన్ని ఎడమవైపున, శాస్త్రి విగ్రహాన్ని ఎడమవైపున ప్రతిష్ఠిస్తారు.

ఫిబ్రవరి 19 నుండి 26వ తేదీ వరకు జనరల్ ఎన్నికలు

పబ్లిక్ మంత్రి ఏప్రిల్ 12 (పి టి ఐ)

జనరల్ ఎన్నికల పోలింగ్ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన ప్రారంభించి వారంరోజులలో పూర్తిచేయాలని ఎన్నికల ప్రధానాధికారుల సమావేశం నిర్ణయించినది.

16 రాష్ట్రాలు 8 కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారుల సమావేశం ఇక్కడ జరుగుతున్నది.

గతసారి జనరల్ ఎన్నికలు పదిరోజులపాటు జరిగినవనీ ఈసారి ఈ వ్యవధిని కొంత తగ్గించి వారంరోజులలో పూర్తిచేయాలని ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి కె సుందరం చేసిన సూచనను ఈ సమావేశం ఆమోదించినది.

అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ఒకేరోజులో పూర్తిచేయాలనీ పార్లమెంటు నియోజకవర్గంలో పోలింగ్ రెండురోజులలోగా పూర్తి కావాలనీ శ్రీ సుందరం చేసిన మరో సూచనను కూడా ఈ సమావేశం ఆమోదించినది.

పార్లమెంటు నియోజకవర్గం పోలింగ్ వరుసగా రెండురోజులు నిర్వహించడానికి బదులు, మొదటిరోజుకు రెండవరోజుకు మధ్య ఒకటి రెండు రోజుల విరామం ఉండాలని కోందరు ఎన్నికల అధికారులు చేసిన సూచనను ఎన్నికల కమీషనరు ఆమోదించారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో అదనంగా 16 వేల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఆలోచించగా నిర్ణయించారు.

గోధుమ మండలాలపై నాలుగు రోజుల్లో నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (యు.ఎన్ ఐ)

గోధుమ మండలాలపై నాలుగు రోజులలో నిర్ణయం కైకొన్నట్టు మంత్రి శ్రీ పి గోవింద మీనన్ నేడు లోక్‌సభలో శ్రీ ఎన్. జి రంగా ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పడించారు.

దానాంగ్, హ్యూ పట్టణాలలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన

సైగాన్ ఏప్రిల్ 12 [రాయిటర్] దక్షిణ వియత్నామ్ సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా హ్యూ, దానాంగ్ పట్టణాలలో 17 వేల మందికి పైగా ప్రజలు నేడు ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలలో సైనికులు, పోలీసులు కూడా పాల్గొన్నారు

మార్షల్ కు రాజీనామా చేసేవరకూ తాను ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూనే ఉంటానని దానాంగ్‌లోని ప్రభుత్వవ్యతిరేక వేదికని కర్నల్ డామ్‌కు దానాంగ్ యూత్ ప్రకటించారు.

రెండు వారాలలోగా జాతీయ అసెంబ్లీ సమావేశాలు జరపాలని నిరాహారదీక్ష చేస్తూ హ్యూ పట్టణ వీధులలో సుమారు 5 వేల మంది ప్రదర్శనలు జరిపారు.

తుపాకులు మూసివేయడం బస్సులను నిలిపివేయడంతో హ్యూ పట్టణంలో పౌర జీవనం స్తంభించి పోయింది.

సైగాన్‌లో జరగబోయే రాజకీయ పక్షాల నిరసన ప్రజలు బాయ్ కాట్ చేశారు.

పౌర ప్రభుత్వ స్థాపనకు ఈ మహాప్రదర్శనలు రూపొందించగలదని సైనిక పాలకుల వర్గ వ్యతిరేక శక్తి కెంట్ జన రల్ లోక్ గుయెన్ కాన్ కు ఆశాభావం ప్రకటించారు. ప్రభుత్వం రాజీనామా అడిగితే, అయన వెంటనే రాజీనామా చేస్తారు.

ఇది ఇలా ఉండగా, ఉత్తర వియత్నామ్‌పై తొలిసారిగా బి-52 యుద్ధ విమానాలు నేడు దాడి జరిపాయి.

సైగాన్‌లోని పలు ప్రాంతాలపై దాడి చేయడంద్వారా రక్షణప్రాంతాలను గెరిల్లాలు గత రాత్రినుండి విచ్ఛిన్న చేస్తున్నారు. గెరిల్లాలు మార్టారులతో దాడి జరిపారు ఈ దాడిలో ఒకరుమరణించారు. ఒక పోలీసు గాయపడ్డాడు సైగాన్ నివాసంలోని పోలీసు పోస్టుపై కూడా గెరిల్లాలు దాడి జరిపారు.

వచ్చే ఎన్నికలలో గుంటూరు జిల్లానుండే ముఖ్యమంత్రి పోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 12

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వచ్చే సాధారణ ఎన్నికలలో తమ గుంటూరు జిల్లానుండే అసెంబ్లీకి పోటీ చేయదలచినట్టు తెలిపారు.

కాని ఏ నియోజక వర్గంనుండి పోటీ చేస్తారో తెలుపలేదు. అయన ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడుగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం ఇప్పుడు లేదు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అది విభజనై పోయినది.

రాజకీయ విషయాలపై సమాధానాలు చెప్పడానికి అయిష్టంగా ఉన్నా ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను ఎలా సిద్ధపెట్టాలనే విషయంపై ఢిల్లీలో హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో సిద్ధపరుస్తుందని చెప్పారు. పోటీ చేస్తున్న మొత్తం స్థానాలలో 30 శాతం స్థానాలకుగాను అభ్యర్థులకు టికెట్లు ఇచ్చేపార్టీ సంప్రదాయాన్ని పాటించడం జరుగుతుందని అయన అన్నారు.

రిపబ్లిక్ పోర్జ్ కంపెనీని ఆల్విన్స్‌కు ఇవ్వాలని నిర్ణయం జరిగినట్టే

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

మూడు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయదలచిన రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని ఆల్విన్ మెటల్ వర్క్స్‌కు అప్పగించే విషయంలో నిర్ణయం కైకొన్నట్లేనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీని చేపట్టే అవకాశాలు లేవని, అన్నారు ఫ్యాక్టరీకి ఇంకా కొన్ని యంత్రాలుకూడా కొనాలి చేరుకున్నాయని అయన తెలిపారు.

ప్రత్యామ్నాయ చర్యగా ఈ కంపెనీని ఆల్విన్‌కు ఇవ్వడమే మంచిదని ప్రతిపక్ష సభ్యులుకూడా అభిప్రాయపడినారు

ఎందుకంటే రాష్ట్రప్రభుత్వం తన ప్రస్తుత బాధ్యతను మరి రెండు శాతం పెంచి 1970 లో ఆల్విన్స్‌లో నిర్వాహక అధికారాలు పొందుతుంది.

స్కాట్ పై చర్య గైకొనే విషయం పరిశీలనకు హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి. ఐ)

బాగా సమస్యను అంతర్జాతీయ సమస్యగా చేయడానికి రెవరెండ్ మైకేల్ స్కాట్ ప్రయత్నిస్తున్నందున అతనిపై చర్య గైకొనే విషయాన్ని బాగా అజ్ఞాతోద్యమ నాయకులతో ప్రస్తుతం సాగుతున్న చర్చలు ముగిసిన తర్వాత పునః పరిశీలిస్తుందని నేడు లోక్ సభలో ఉద్రిక్తపూరితములైన సభ్యులకు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

స్కాట్, బాగా సమస్యపై ఐక్యరాజ్యసమితికి ప్రాసిన లేఖ బాగా విద్రోహుల రాకపోకలను నిరోధించడంకు జర్మా ప్రభుత్వానికి అయన తెలిపిన ఆక్షేపణ గురించి కోపోద్రిక్తులైన సభ్యులు అతకుముందు ప్రస్తావించారు.

బాగా సమస్య విషయంలో స్కాట్ ప్రదర్శిస్తున్న భారత వ్యతిరేక దృక్పథం పక్షపాత మైనదని జరిగిన దేశం మంది బహిష్కరించాలని పలువురు సభ్యులు కోరారు

బాగాలాండ్ పై ఐక్యరాజ్య సమితికి హక్కు ఉన్నట్టు భారతప్రభుత్వం గుర్తించడంలేదని ఈ విషయాన్ని వారికి స్పష్టంచేయడం జరిగినదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు సమితికాని, జర్మా ప్రభుత్వంకాని స్కాట్ లేఖపై ఎటువంటి చర్య గైకొనలేదనికూడా పేర్కొన్నారు.

స్కాట్ కార్యకలాపాలపట్ల ప్రభుత్వం తమ వైఖరిని అతనికి స్పష్టీకరించినదని విదేశాంగ మంత్రి తెలియచేసారు. స్కాట్ చర్యలు తమిళనాడు నవి కావని ప్రస్తుతం ఇక్కడ చర్చలు జరుపుతున్న బాగా అజ్ఞాతోద్యమ నాయకులకు ప్రధాని చెప్పారని శ్రీ హెచ్. సి మాధుర్ చేసిన సూచనను శ్రీ స్వరణ్ సింగ్ అంగీకరించలేదు స్కాట్ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏదైనప్పటికి, బాగా విద్రోహుల అభిప్రాయంపై ఇది ఆధారపడి ఉండరాదనీ ఈ విషయంలో వారి ప్రమేయాన్ని ప్రభుత్వం ఎంతమాత్రమూ అనుమతించదని అయన చెప్పారు.

జర్మా సరిహద్దులమీదుగా బాగా విద్రోహుల రాకపోకలను నిరోధించడంకు స్కాట్ జర్మా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలుపుతూ ప్రాసిన లేఖను శ్రీమతి రేణుచక్రవర్తి ప్రస్తావించగా స్కాట్ పరాయి ప్రభుత్వ సమాచారం కోరడాన్ని ప్రభుత్వం లోతైనా అంగీకరించదని విదేశాంగమంత్రి చెప్పారు. అలా చేయడానికి అయనకు అధికారమేలేదు. స్కాట్ తమకు లేఖ వ్రాసినందుకు జర్మా ప్రభుత్వం ఆక్షేపణ తెలిపింది. అందువల్ల సమాదానం కుదరకపోయింది అని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

మంత్రి సమాధానంలో రెండవభాగానికి శ్రీ ఎన్. జి. రంగా అభ్యంతరం చెప్పగా పోటీకరమైన శక్తియుక్తులు మనపట్ల జర్మా ప్రభుత్వ మైత్రీభావం కల్గి విఘాతమైనదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు

స్కాట్ ను "గెంటివేయడం"లో కాలయాపనకు కారణమేమిటని శ్రీ హెచ్. సి. శాస్త్రాయ్ ప్రశ్నించగా ప్రస్తుతం పాగుతున్న చర్చలు ముగిసిన తర్వాత పరిస్థితిని ప్రభుత్వం పునఃపరిశీలించగలదని విదేశాంగమంత్రి అన్నారు

స్కాట్, తన చర్యలకు విశదపూర్వకంగా తమాపణకోరితేకాని అనిడాక్టరీ రామ్మనోహర్ లోహియా ప్రశ్నించారు స్కాట్ తన చర్యలకు వివరణ ప్రకటించడమన్న దే. అతని వెనకటి జీవితం దృష్ట్యా, ప్రభుత్వానికి లేఖ మాత్రంగా వంతపై కలిగించినదని మంత్రి చెప్పారు.

సమితికి స్కాట్ వ్రాసిన లేఖపై సమితి అధికారులు ఏ అభిప్రాయం ప్రకటించారని శ్రీమతి భారతీశ్వరిసిన్హా ప్రశ్నించారు. భారతదేశం వెలుపల ఎవ్వరూ-సమితితోసహా, స్కాట్ లేఖను హర్షించలేదనీ, బాగా సమస్య కేవలం అంతరంగిక విషయమని ప్రతిపక్షానికి తెలుసునని శ్రీ స్వరణ్ సింగ్ జవాబు చెప్పారు.

ప్రకటన చెయ్యడానికి అవకాశమివ్వాలని ప్రధానికిస్కాట్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

భారతదేశంలో తమ ఇంకా ఉండనిస్తే విషయంపై తుదినిర్ణయం గైకొనే ముందు తన చర్యలను గురించి వివరించే అవకాశం కల్పించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి రివరెండ్ మైకేల్ స్కాట్ విజ్ఞప్తి చేసారు.

"ఇంతవరకు చేసిన చేస్తున్న యత్నంలో భారతదేశానికి బాగా పని జరుగుతూ ప్రేయస్కరమైన దశే తన పట్ల కమని స్కాట్ నేడు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

జర్మా ప్రభుత్వానికి కూడా ప్రాసిన లేఖలోని అంశాలను, దానిపై వచ్చిన వార్తలకూ సంబంధంలేదని పత్రికా విలేకరులతో అయన అన్నారు. అయితే ఆ లేఖలోని అంశాలను వివరించడానికి అయన నిరాకరించారు.

ఫిలిప్పైన్స్ సూచనకు మలేసియా నిరాకరణ

కౌలాలంపూర్, ఏప్రిల్ 12 ఎ పి.

ఇండోనేసియాలో శాంతి చర్చలకు గాను ఫిలిప్పైన్స్ చేసిన ప్రతిపాదనను మలేసియా నేడు తోసిపేసింది "ఇండోనేసియన్లను నమ్మడానికి వీలులేదు" అని మలేసియా ప్రధానిటుంకు అబుల్ రహమాన్ ఫిలిప్పైన్స్ రాయబారితో అన్నట్టు ఇక్కడ తెలియ వచ్చినది

'జోనా' నౌక నుండి పెట్రోల్ సరఫరా చేస్తున్న సూచన

సీలా (మోజాంబిక్) ఏప్రిల్ 12 (రాయిటర్)

సీలా రేవులో నేడు ఎస్సారు ప్రత్యేక పంపుద్వారా బండోలస్తు పర్చాటు చేయడంతో రేవు ప్రాంతంలో ఏమి జరుగుతున్నదో స్పష్టంగా తెలియలేదు. అయితే రేవు కార్మికులు ఎవరికీ లేకుండా పనిచేస్తుండటం వల్ల జూన్ నెలనుండి రొడీషియాకు పెట్రోల్ సరఫరా చేసే ఏర్పాట్లు జరుగుతున్నట్టుగూడ సూచనలు కనిపిస్తున్నాయి

రొడీషియాకు మాత్రమే సరఫరాజరుగే పైపులైన్ తోబాకావాకనుండి పెట్రోలు నడపే ఏర్పాట్లు చేస్తున్నట్టు అభిజ్ఞవర్గాలు చెప్పారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉమ్మడి సహకార దుకాణాలు

ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 12 యు.ఎన్.ఐ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకై సంయుక్తంగా వినియోగదారి సహకార స్టోర్స్ నెలకొల్పాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

వినియోగదార్ల సహకార స్టోర్సును ఉద్యోగులకంటె ఉద్యోగులే ఉత్తమంగా నిర్వహించగలరని తాను భావిస్తున్నానని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సమితి ఆధ్వర్యాన నేడు ఇక్కడ ఏర్పాటయిన ఒక సభలో ప్రసంగిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి పైవిధంగా అన్నారు.

పేతనాలు కరువుభత్యం మెదలగు సమస్యలపై ఆందోళనకారులు పాల్గొంచడానికి బదులు ఆర్థిక, సాంఘిక అభివృద్ధి విషయంలో ఇతోధిక శ్రద్ధవహించాలని డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వోద్యోగులకు హితవు చెప్పారు.

సింహళ వ్యక్తి సవాలు ప్రచారపు పెత్తుగడ అనిమిహిర్ సేన్ వ్యాఖ్య

హైదరాబాద్ ఏప్రిల్ 12యుఎన్ఐ

సింహళ దేశస్థుడు ఆనందన్ చేసిన సవాలు కేవలం ప్రచారపు పెత్తుగడఅని శ్రీ మిహిర్ సేన్ నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

మరోసారి తనతో పేకముక్కలాన్ని ఆడవలసిందిగా ఆనందన్ సవాలు చేసినట్టు పత్రికలలో వచ్చిన వార్తలను విలేకరులు అయన దృష్టికి తెచ్చినమీదట మిహిర్ సేన్ పైవిధంగా వ్యాఖ్యానించారు.

"దమంచేసి ఇలాంటి పత్తుగడలను ప్రోత్సహించకండి" అని అయన అన్నారు. "ఇలాంటి సవాళ్ళవల్ల ప్రయోజనం లేదు. మరోసారి ఎవరెస్టు ఎక్కమని లేదా ఈదమని సవాలు చేస్తే ఎలా ఉంటుందో ఇదీ అంతే" అని అయన అన్నారు.

పేటిహాయంగా ఆ ఛాలెంజ్ కి కూడా మూడవ శ్రీ మిహిర్ సేన్‌కు లాల్ బహదూర్ స్టేడియంలో సన్మానం జరిగింది. ఈ సందర్భంలో అయన పైవిధంగా అన్నారు

1960వ సంవత్సరంలో పేకముక్కలాన్ని ఆడినట్టు చెబుతున్న ఆనందన్ అనే సింహళ దేశస్థుడు, తనతో కూడా పేకముక్కలాన్ని ఆడమని శ్రీ మిహిర్ సేన్‌కు సవాలుచేసినట్టు కొలంబోనుండి వెలువడిన వార్తను స్థానిక తమిళ దినపత్రిక ప్రకటించింది

పేకముక్కలాన్ని ఆడిన మొదటి వ్యక్తి తనేనన్న శ్రీ మిహిర్ సేన్ ప్రకటనను ఆనందన్ ఖండించినట్టు ఆ వార్త తెలియచేస్తున్నది. తనతో కూడా ఆడాలన్న సవాలును శ్రీ మిహిర్ సేన్ మూడు నెలలలోగా అంగీకరించకపోతే శ్రీ పేకకంపెనీ తక్కువ వ్యవధిలో తను పేకముక్కలాన్ని ఆడగలనని ఆనందన్ చెప్పినట్టు ఆ వార్త తెలుపుతున్నది.

బెంగాల్ సరిహద్దులో మన పోలీసులపై పాకిస్తానీల దాడి

కలకత్తా ఏప్రిల్ 12 (పి టి ఐ)

లాఠీలు చేత ధరించిన 60 మంది పాకిస్తానీలు గత శనివారంనాడు పశ్చిమబెంగాల్ సరిహద్దులపై సర్దార్ చౌకీవద్ద భారత భూభాగంలో అక్రమంగా ప్రవేశించిన ముగ్గురుపోలీసులను గాయపరచారని అంతకు ముందు అక్కడ నిర్మాణదశలోనున్న పాకిస్తాన్ పోలీసుల్ని విడిపించుకొని వెళ్ళిపోయారని ఇక్కడి అధికారవర్గాలకు చేరిన సమాచారంద్వారా తెలిసినది

భారత పోలీసులకు చెందిన ఒక రైఫిల్ ను ఐదు తూటాలను కూడా ఈ దుండగులు అపహరించారని తెలుస్తున్నది.

ఆంక్షెంటో ఒప్పందం జరిగిన తరువాత ఈ విధమైన సంఘటన జరగడం ఇదే ప్రథమం.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఈ సంఘటన విషయంలో పాకిస్తాన్‌కు తీవ్ర నిరసన తెలియచేసింది.

పి. సి. సేన్ స్వస్థత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 యుఎన్ఐ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ కోలుకొంటున్నారనీ అయన నేడు ఒకటి రెండు రోజులలో ఆస్పత్రి నుండి విడుదల చేస్తారని తెలుస్తున్నది.

రాష్ట్రానికి 8.5 లక్షల టన్నుల అమోనియా ఎరువుల సరఫరా

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఆంధ్రప్రదేశ్‌కు యీ సంవత్సరం కి అదనం 60వేల టన్నుల అమోనియం ఎరువు సరఫరా చేయడానికి కేంద్రం అంగీకరించినది. గత సంవత్సరం కేంద్రం కల్పించిన దానికన్నా ఇది 50 శాతం ఎక్కువ.

ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరై వెడిక్కడకు తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ విషయం చెబుతూ, రైతుల అవసరాలకుగాను సహకారంలోయీ ఎరువులు సరఫరా చేయడానికి కూడా కేంద్రం అంగీకరించినదని చెప్పారు.

రాష్ట్రంలో 16 లక్షల టన్నుల ఎరువులు అవసరమున్నప్పటికి క్రిమినాశకాలక ముందులు ఉపయోగించి సరఫరా చేయడం వల్ల వివిధ పరిపాలనాలు కల్పించడంవల్ల రాష్ట్రంలో కృషిపాయాత్పత్తి పెరుగగలదని మంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆరు లక్షల ఎకరాలలో ఎక్కువ దిగుబడి విత్తనాలు, మరి లక్ష ఎకరాలలో మంచిరకం తొన్న పాలుచేయడం జరుగుతుందని అయన చెప్పారు.

రైతుల పాలకాభివృద్ధికి వ్యవసాయ పరిపతి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మోరిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. తమ ఉప్పు కర్మాగారం నిలాభపడ్డ స్థితిలోనికి ఏర్పాటు చేయగలదని భావిస్తున్నానని అయన అన్నారు.

నల్లగొండ ప్రాంతపు గూర్చి ప్రభుత్వం తో ఇంకా చర్చలు జరుగుతున్నాయని ఈలోగా అమెరికా సహాయంతో బొత్తిగా చెంతన్న విద్యుత్ శక్తిని ఎక్కువ చేయడానికై విధాలు అమలుజరుగుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

జలియన్‌వాలా బాగ్ దినం సందర్భంగా ప్రధాని సందేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 యుఎన్ఐ

"మన మనుగడకోసం ఆ వీరులు పోరాటాలర్పించిన అమృతస్థలి జలియన్‌వాలాబాగ్ దినోత్సవం పేటికి జాతీయ అంతర్జాతీయ రంగాలనుండిమన మనస్సులనుండి హింసాత్మక భావాలను తొలగించవలసిన అగత్యాన్ని జ్ఞాపకం చేస్తుంటుంది." అని ప్రధాని ఇందిరాగాంధీ నేడొక సందేశంలో పేర్కొన్నారు.

"ఆసియా- ఆఫ్రికా చరిత్రలో జలియన్ వాలాబాగ్ సంఘటనలకు సమాన యుగంగానాని పర్యవసానగా చెప్పవచ్చు నని ఆమె అన్నారు.

ఈ నెల 16 వరకు కోయ్నా జలాలు కృష్ణానదికి మళ్ళింపు

పూనా, ఏప్రిల్ 12 పి. టి ఐ)

కృష్ణానదిలో నీటిమట్టం తక్కువగా ఉన్నందువల్ల కోయ్నా డామ్ నుండి నీటిని విడుదల చేసి కృష్ణానదిలోకి మళ్ళిస్తున్నారు

ఏప్రిల్ 16వ తేదీవరకు కోయ్నా జలాలను కృష్ణానదిలోకి మళ్ళించాలని అధికారికంగా నిర్ణయం కైకొనినట్టు పార్లమెంటరీ సమితి సభ్యులు అధికారులు ఇక్కడ జారిచేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తోంది.

ఈ చర్యవల్లనంగా కోయ్నా నదీజలమట్టం పెరుగుతుందని తెలుస్తోంది.

లైబీరియాలో భారత రాయబారి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

మనాలో భారత హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ లాలాలాల్ విశాల్ బాయ్ పటేల్ లైబీరియాలో భారత రాయబారిగా కూడా వ్యవహరిస్తారు అయని నివాసం అక్రాలో ఉంటుంది. త్వరలోనే అయన యీ పదవిని స్వీకరిస్తారు.

ప్రధాని, నాగా నాయకుల చర్చలు సమాప్తి

కాల్పుల విరమణపై అపోహలు తొలగినవని ఉభయవర్గాల ప్రతినిధుల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్ ఐ; పి.టి ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నాగా అజ్ఞాతోద్యమ ప్రతినిధివర్గ నాయకుడు కుమట్ మధ్యలేయకు మధ్య రాజకీయ అంశాలపై రెండు రోజులపాటు జరిగిన చర్చలు నేటితో పూర్తి అయినాయి.

నాగాసమస్య పరిష్కారక్రమపై ఈ చర్చలవల్ల కూడా పెద్దగా ముందుకు పాగినట్టు కనిపించడం లేదు. అయితే "అపోహలు ఎన్నో" తొలగిపోవడానికి ఈ చర్చలు తోడ్పడ్డాయని అధికార ప్రతినిధి చెప్పారు.

తొలగిపోయిన ఆ అపోహలు కాల్పుల విరమణ బద్దలాన్ని పాటించడానికి సంబంధించిన వేనని నాగా అజ్ఞాతోద్యమ ప్రతినిధి చెప్పారు.

ఈ చర్చలలో "కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం జరిగినదనీ వాటిని గురించి నాగా అజ్ఞాతోద్యమ నాయకులు ఆలోచించవలసి ఉన్నదని అధికార ప్రతినిధి చెప్పారు అయితే ఈ విషయాన్ని నాగా అజ్ఞాతోద్యమప్రతినిధినిహాడాపర్తిప్రస్తావించలేదు ఈకాలాన్ని గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ఆ ప్రతినిధి నిరాకరించారు నేను ఇంతకుముందు చెప్పిన దానికంటె ఎక్కువగా వివరించే అధికారం తనకు లేదని అయన చెప్పారు

"కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు" చేయడం జరిగినదంటే నాగా దేశంలో అంతర్యుద్ధంగా ఉందేరితిలోనే నాగా సమస్య పరిష్కార మార్గాన్ని రూపొందించాలని చెప్పి ఉంటారనిఅభిప్రాయపడ్డారు

వర్గాలవారు తమ అభిప్రాయం ప్రకటించారు

ఉభయ పక్షాలమధ్య ఇంకా సమావేశాలు జరుగుతాని ఇరువురి ప్రతినిధులూ చెప్పారు

నాగా అజ్ఞాతోద్యమ ప్రతినిధి తన ప్రకటనలో 'మళాయ్'ని "నాగా రాష్ట్ర ఫెడరల్ రిపబ్లిక్ ప్రధాని"గా అభివర్ణించారు

ప్రధానితో సుళాయ్ చర్చలు జరపడానికి పూర్వము, తరువాత కూడా శాంతిసరమ సభ్యుడు శ్రీ బి పి. జాలిహో శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమైనారు. అయితే తమ చర్చల గురించి అయన ఏమీ వెలడించలేదు

శ్రీ జాలిహో చర్చలు జరిపినప్పుడు స్కాట్ ఆ సమావేశంలో పాల్గొనక పోవడం గమనించతగినది.

ప్రధానితో సుళాయ్ చర్చలు జరిపినప్పుడు నేడుకూడా ఎవ్వరూ పాల్గొనలేదు.

గ్రీక్ ఉపప్రధాని రాజీనామా

ఏథెన్స్ ఏప్రిల్ 12 (రాయిటర్)

సైప్రస్ వ్యవహారంలో విభేదాలు కారణంగా గ్రీక్ ఉపప్రధాని విదేశాంగ మంత్రి ఇలియాస్ సిరిమెలోస్ రాజీనామా చేసారు

గ్రీక్ ప్రధాని యీ రాజీనామాను ఆమోదించారు, రాజీనామా చేసిన మంత్రి స్థానానికి మరొకరిని నియమిస్తే పరిస్థితులు దారి తప్పి మొత్తం మంత్రివర్గం రాజీనామా చేయాలా అనే విషయం పరిశీలించడానికిగాను గ్రీక్ మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు.

పంచాంగం

బుధవారం, ఏప్రిల్ 13

శ్వేతి శ్రీ శాంద్రమాన వసంతఋతు రామ సంవత్సర చైత్ర కృష్ణ అష్టమి. ఉదయం గం. 11-57 నిముల వరకు తదుపరి నవమి. ఉత్తరా నక్షత్ర రాత్రి గం. 8-58 నిముల వరకు తర్వాత శ్రవణం నక్షత్రం రాత్రి గం. 1-27 నిముషముండి గం 8-15 నిముల వరకు.

దినమంతయు వర్జ్యపరిహారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ గృహప్రవేశ యందు మార్పులకూ, క్షౌరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు, భూములుకొనుగోలు చేయుటకూ, స్వీకృతులివ్వడమూ, బహిరంగ పత్రములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభముకాదు.

వ్యాపార రంగం— మామూలు మాదిరిగింపుకు, ప్రతి అనవసర యథాతథముగా మండును వెండి బంగారములు, స్టాకులు, షేర్లు ధర తగ్గును.

ఆంధ్రభూమి

బుధవారం 13, ఏప్రిల్-66

విద్రోహుల పట్ల తగని ఔదార్యం

మన ప్రభుత్వ పరిపాలనా విధానాలు చిత్ర విచిత్రములు. అవసరం లేని చోట చట్టాలు, సంప్రదాయాలు, అంతర్జాతీయ ఆచారాల పట్ల వారు చూపే ఆదరణ అమితమైనది. చట్టబద్ధమైన పాలన అనే సూత్రాన్ని ఆతర వ్యాయంగా పాటించి అయోమయంలో పడిపోతారు. అవసరమైన చోట మాత్రం ఈ సూత్రాలలో ఏ ఒక్కదానిని పాటించరు పరికచా వాటి పేరెత్తితేనే సవగించుకొంటారు.

మైకేల్ స్కాట్ పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి అర్థమేమిటి? స్కాట్ బహిరంగంగా దేశవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడి నప్పటికీ ప్రభుత్వం ఆయనపై చర్య గైకొనడానికి సంకోచిస్తున్నది. ఆయన అభ్యంతరకరమైన చర్యలకు పాల్పడుతున్నాడని సోమవారం వాడు లోక్‌సభలో హోమ్‌శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ గారు ఒప్పుకున్నారు. ప్రభుత్వం స్కాట్‌కు తమ అసమ్మతిని తెలియపరచినదని అన్నారు

మైకేల్ స్కాట్ విదేశీయుడైనప్పటికీ ఒక సామాన్య పౌరుడే ఆయన ప్రభుత్వ ప్రతినిధి, కాని దౌత్యాధికారి కాని కాడు దేశ శాసనాల ప్రకారం కాని అంతర్జాతీయ వ్యాయ శాస్త్రం ప్రకారం కాని ఆయనకు ప్రత్యేక హక్కులు, అధికారాలు ఏమీ లేవు. పోనీ చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న బాగా సమస్యను పరిష్కరించడంలో తోడ్పడుతున్నాడు గనుక ఈ మర్యాదలు, హక్కులు ఇస్తున్నారని పరిచెట్టుకుంటామనుకున్నా నిప్పులో ఆజ్యం పోయడమే తప్ప ఆయన చేస్తున్నదేమీ కనిపించదు. పైగా సమస్యకు వక్రభాష్యం చెప్పి, బ్రిటిష్ పత్రికలలో భారత వ్యతిరేక వ్యాసాలు వ్రాసి ప్రపంచ దేశాలలో మన పట్ల దురభిప్రాయం కలిగిస్తున్నాడు.

అసలు నాగాలకు మైకేల్ స్కాట్‌కు సంబంధమేమిటి? స్కాట్ క్రైస్తవమత ప్రచారకుడు. నాగాలలో పలువురు క్రైస్తవులు ఉన్నారు. అంతమాత్రం చేత నాగాల పట్ల భారత ప్రభుత్వానికి లేని ప్రత్యేక బాధ్యత స్కాట్ కేమైనా సంక్రమించినదేమో తెలియదు. పైగా మన దేశ లౌకిక రాజ్యాంగ వ్యవస్థ, రాజకీయాలతో మతానికి ప్రమేయంలేదు, వాగా విద్రోహులు సృష్టించినది కేవలం రాజకీయ సమస్య అయినా మత ప్రచారకుడైన స్కాట్ సమస్యను భుజాన వేసుకొని సంధికర్తగా బయల్దేరాడు. అంటే లౌకిక వ్యవస్థా నియమాలు అధిక సంఖ్యాక వర్గానికి మాత్రమే వర్తిస్తాయేమో తెలియదు.

మితిమీరి పోతున్న స్కాట్ దుశ్చర్యలను సహించలేని పార్లమెంట్ సభ్యులు ఆయనను దేశం నుండి వెంటనే బహిష్కరించాలని సూచించగా, చర్చల మధ్యలో అటువంటి చర్య గైకొనడం సబబుకాదని మంత్రి సమాధాన మిచ్చారు.

స్కాట్‌ను బహిష్కరించడం వల్ల నాగాల అంతర్జాతీయ ఒత్తిడులు గురించి ఆయన భయపడుతున్నారో లేక చట్టబద్ధమైన పాలనా నియమాలను పాటించాలనే తాపత్రయపడుతున్నారో తెలియదు.

ఏదేమైనా దేశపౌరులకు సైతంలేని ప్రత్యేకహక్కులు, అవకాశాలు మన దేశంలో విదేశీయులకు ఉండడం మన దురదృష్టం. ప్రభుత్వపు చల్లని చూపులో లేని పలువురు పౌరులను నిర్బంధించి జైళ్లలో పడవేసినప్పుడు హోమ్‌శాఖకు చట్టబద్ధమైన పరిపాలనా సూత్రాలు గుర్తుకు రాలేదేమో! కనీసం సుప్రీం కోర్టు తీర్పు కూడా ఆ విషయాన్ని జ్ఞాపకానికి తెచ్చి పట్టు లేదు.

షేక్ అబ్దుల్లా విషయంలో కూడా ప్రభుత్వం ఇటువంటి ఔదార్యాన్నే ప్రదర్శించినది మన పాలకుల కళ్ళెదుటే విద్రోహకర ప్రసంగాలు చేసినప్పటికీ మన్నించి, విదేశాలకు కూడా వెళ్లి ప్రచారం సాగించడానికి సకల సౌకర్యాలు కల్పించినది. బహుశా ఆయన భారతీయుడవడం వల్లనేమో తుదకు ఆయనను నిర్బంధించినది. కాని విద్రోహ చర్యలకు ప్రతిఫలం అన్నట్టు రాజభోగాలను కూడా సమకూరుస్తున్నది.

కాని మంత్రులపై ఏదో ఛెణుకు విసిరారన్న కారణంతో విశేష ప్రజాదరణను పొందిన సాంస్కృతిక ప్రదర్శనలను నిషేధించడానికి మాత్రం సంకోచించరు.

అర్థం లేని మన ప్రభుత్వ విధానాల వల్ల మన దేశంలోనే మనం రెండవ శ్రేణి పౌరులుగా పరిగణింపబడ్డేస్థితికి దిగజారాము. కాదంటే మైకేల్ స్కాట్ వంటి తెల్ల దొరలు అగ్రశ్రేణిపౌరులుగా భావించబడుతున్నారనైనా అంగీకరించకతప్పదు. ఒక సర్వ స్వతంత్ర జాతికి ఇది సహించరాని విషయం. కాని ప్రజలు చైతన్యవంతులై తమ హక్కు లేమిటో తెలుసుకొనగలిగే వరకు ఇటువంటి అపమానాలు తప్పవు.

ఈ నెల 25న కాశ్మీర్ బంద్

జమ్మూ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ) ఈ నెల 25 తేదీన జమ్మూ బంద్ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రీయ మండలి ముందు కూడా పదహారు అంశాలతో జమ్మూ నిమిత్తం పార్టీ నిర్ణయించింది.

ఇప్పుడు పరిశ్రమలలోపల నిర్బంధి కలుపు ప్రత్యం పెంచించడానికి ప్రభుత్వం నిరాకరించడంవల్ల నిరసనగా యీ "బంద్" జరపాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ మూడవపంచవర్షప్రణాళికాసమీక్ష

స్వి. వి. హెచ్. రావు

ఆంధ్రప్రదేశ్ కాబోవు పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రవేశిస్తున్న ఈ సమయంలో మూడవ ప్రణాళిక కాలంలో పాటించిన ప్రగతి పాటించలేకపోయిన లక్ష్యాలు సమీక్ష చేసికొనడం సమంజసంగా ఉంటుంది. ముందు ఐదు సంవత్సరాలలో ఏ ఏ రంగాలలో రాష్ట్రం ప్రత్యేక కృషి చేయవలసి ఉంటుందో నిర్ణయించుకొనుటకు ఈ సమీక్ష ఉపకరిస్తుంది. మూడవ పంచవర్ష ప్రణాళిక వ్యయమొత్తం అదిలో 306 కోట్లు రూపాయలౌతుందని అంచనా వేసినా ప్రణాళిక సాంతానికి 350.71 కోట్లవుతుందని ఊహించబడుతూంది. ప్లాను అమలు నడుస్తున్న సమయంలో నీటి పారుదల, విద్యుత్ ప్రణాళికలకొరకు అదనంగా మంజూరైన ధనం ప్రధాన కారణంగా వ్యయమొత్తం పైవిధంగా పెరిగింది. అంటే ధన రూపంలో మొదటి ప్రణాళికకు నిర్ణయించిన మొత్తంపై వ్యయమైన మొత్తం 101 శాతం. రెండో ప్రణాళికకు వ్యయమైన నిర్ణయించిన మొత్తంపై 106 శాతంవరకు. మూడవ ప్రణాళికలో వ్యయం నిర్ణయించిన మొత్తంపై 115 శాతంవరకు పెరిగి అమేరకు విజయం సాధించబడ్డదన్న మాట. శాసనసభకు నివేదించబడిన మూడో ప్రణాళికా నిర్వహణ సమీక్షను పరిశీలిస్తే 1961 నుండి 1965 వరకు 244.11 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడ్డాయనీ, తుది సంవత్సరానికయ్యే 1965-66 ఖర్చు 100.38 కోట్లవుతుందనీ అంచనా వేయబడ్డది. ఈ సంవత్సరంలో నీటి పారుదల, విద్యుత్ పథకాల కొరకై కేంద్ర ప్రభుత్వంనుండి అదనంగా 4.60 కోట్ల రూపాయల సహాయం లభించింది

రాష్ట్ర మూడో ప్రణాళిక వ్యయ మొత్తంలో 1964-65 వరకు కేంద్రం నుండి 203.06 రూపాయలు సహాయం లభించింది. కేటాయించిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వ వనరులనుండే ఖర్చు పెట్టబడింది గతించిన రెండు సంవత్సరాల్లో, నాగార్జునసాగర్, తుంగభద్రా ప్రాజెక్టుల నిర్వహణకై కేంద్రం నుండి ఇతోధిక సహాయం లభించింది. అందుచేత ఈ ప్రణాళికలను త్వరలో పూర్తిచేసే అవకాశం ఎక్కువయింది 1964-65లో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 9 కోట్ల రూపాయలు తుంగభద్రా ప్రాజెక్టుకు 1.73 కోట్ల రూపాయను. విద్యుదుత్పత్తి ప్రణాళికకు 8 కోట్ల రూపాయలు, నాగార్జునసాగరు ఆయకట్టు ప్రాంతంలో ఋణపత్రాల స్కీములో పాల్గొనడానికై 1.05 కోట్ల రూపాయలు కేంద్రంనుండి అభ్యమైనాయి. 1965-66 నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి 8 కోట్ల అదనపు మొత్తం కేంద్ర ప్రభుత్వం విడుదల దేమ్తున్నది. దీనిలో 1965-66లో కేంద్ర సహాయం నాగార్జునసాగరు ప్రాజెక్టు నిమిత్తం మొత్తం 20 కోట్ల వరకు అవుతుంది

శాసనసభకు నివేదించబడ్డ సమీక్ష మూలంగా ప్రధానమైన నీటి పారుదల ప్రణాళికల నిమిత్తం ప్లాను మొత్తపు వ్యయానికి మించి కేంద్ర ప్రభుత్వ సహాయం లభించగా అలాంటి సహాయం అంతకంటె ముఖ్యమైన మైనరు నీటి పారుదల ప్రణాళికలకు లభించలేదనే చెప్పాలి. ఈ మైనరు ఇరిగేషన్ ప్రణాళికల నిర్వహణకై 1960లో అరిగిన ఒడంబడికనమనరించి కేంద్రప్రభుత్వం 7.66 కోట్ల రూపాయలు ఇంకా విడుదల చేయాల్సిఉంది. ఇదికాక బాబుగారి ప్రణాళికకు సంబంధించిన కొన్ని స్కీములను ముందుగా నిర్వహించుటకై అదనంగా 4.89 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిఉంది. రాష్ట్ర ఎంక్వైరీపిట్ బోర్డుకు కూడా 1965-66లో అప్పు రూపంగా కేంద్రప్రభుత్వం సహాయ పడాల్సి ఉన్నది

మూడో ప్రణాళికకు అయిన వ్యయ మొత్తంతో పోల్చిచూస్తే ప్రణాళిక లక్ష్యాలు కార్యరూపంలో ఎంతవరకు సాధించబడ్డాయో? కొన్ని విషయాల్లో అనుకొన్న ఫలితంగా ప్రణాళికాలక్ష్యాలు సాధించబడ్డాయి. కొన్ని అంశాల్లో లోపాలు ఘటిల్లినాయి. ఉదాహరణకు ఆహారోత్పత్తి విషయంలో, ప్రణాళికా లక్ష్యాన్నిబట్టి జాతీయ లక్ష్యానికి మించి 200 లక్షల టన్నులు అదనంగా 27.64 లక్షల టన్నులధాన్యం ఉత్పత్తిచేయాల్సి ఉంది. మొదటి బాబుగారు సంవత్సరాల కాలంలో 19.58 లక్షల టన్నులు సాధించబడ్డాయి. 1965లో జరిగిన వర్షాభావం తీవ్రమైనదైనప్పటికీ, ప్రణాళికా సాంతానికి ధాన్యోత్పత్తి 28.12 లక్షల వరకు పెరిగి ఉండవచ్చు. కాని ఈ పెరుగుదల ఆశించిన విధంగా 6 లక్షల టన్నుల రహాయర ఎరువులు లభించేదానిపైనే ఆధారపడి ఉంటుందని మొదటినుండి తెలిసిన విషయమే. మొత్తం సుమారు 2 1/2 లక్షల టన్నులకంటె ఈ ఎరువులు రాష్ట్రానికి అందలేదు. 1966-67వ సంవత్సరంలో 8.06 లక్షల టన్నుల అదనపు ఆహారధాన్యాల ఉత్పత్తి చేయబడిన అంచనాలకుకూడా ముఖ్యంగా కేంద్రం అందజేసే ఎరువుల మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ అవసరంపట్ల కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం శ్రద్ధ తీసుకుంటుందని ఆశపడ్డాడం. మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆహారోత్పత్తిలో జరిగిన లోటును ఈవిధంగా భర్తీచేయడానికి అవకాశం ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

[illegible] విషయంలో అదనంగా [illegible] ఉత్పత్తిగాలదని [illegible] 1964-65 వరకే

2.97 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయినాయి 1965-66 లో మరో 1.03 లక్షల టన్నులు తయారు కావచ్చునని ఊహించబడుతూంది, పంచదార విషయంలో కూడా 1.18 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తికాగలదని లక్షించినప్పటికీ, 1.76 లక్షల టన్నులు ఉత్పత్తికాగలదని అంచనా వేయవచ్చు. ఉత్పత్తి విషయంలో కూడా పెట్టుకొన్న లక్ష్యం 0.85 లక్షల బేళ్ళయితే, 1.05 లక్షల బేళ్ళవరకు ఉత్పత్తి అయిఉంటుందని అంచనా వేయబడుతున్నది

మైనరు ఇరిగేషను ప్రణాళిక విషయంలో మొత్తం 11.94 లక్షల ఎకరాల భూమి సాగుకింద కి కేవలాని లక్ష్యం పెట్టుకొన్నప్పటికి 11.78 లక్షల ఎకరాలు మాత్రమే సాగుకిందికి రాగలవని అంచనా వేయబడుతున్నది. భూపారసంరక్షణ (Soil Conservation) చర్యలఫలితంగా 2.55 లక్షల ఎకరాల భూమిని సాగులోనికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకోబడింది. నదీ పరివాహక ప్రాంతంలో 11.26 వేల ఎకరాలు సాగు క్రింద కి కేవలాని లక్ష్యం పెట్టుకోగా, 9.85 వేల ఎకరాలకు మాత్రమే సాధ్యమవుతుందని తదుపరి అంచనాల వల్ల తేలుతోంది.

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమంలో విద్యుదుత్పత్తి రంగం చాలా ముఖ్యమైనది. హైడల్, థెర్మల్ విద్యుదుత్పత్తి కర్మాగారాల్లో 1961 నాటికి 218 మెగావాట్ల విద్యుచ్ఛక్తిమాత్రం ఉత్పత్తి అవుతూఉండగా 1966 నాటికి మరో 240 మెగావాట్లవరకు పెరగవచ్చునని ఊహించబడుతున్నది. అయితే ప్రణాళికాలక్ష్యం ప్రకారం 978 గ్రామాలు మాత్రమే విద్యుదీకరణం కావలసి ఉండగా, 1964-65 మధ్య 2165 గ్రామాల్లో విద్యుత్తు ప్రవేశపెట్టబడిది ఇది ఒకవిధంగా విజయమనే నిస్సందేహంగా చెప్పాలి.

మూడో ప్రణాళిక సమయంలో పరిశ్రమల రంగంలో ముఖ్యమైన పరిణామాలు జరిగాయి. పరిశ్రమాభ్యుదయానికై ఆర్థిక సహాయం అందజేయడానికి స్థాపించబడిన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఈ పరిణామాల్లో ముఖ్యమైనది. కొన్ని కీలక పరిశ్రమలకు సహాయంచేయడంకూడా ఈ కార్పొరేషను అశయాల్లో ఒకటి పెక్కు పారిశ్రామికులకు నిర్మించి అభివృద్ధిపరచే పథకం గూడా ఈ కార్పొరేషను దృష్టిలో ఉన్నది. గ్రామీణ లఘుపరిశ్రమాభివృద్ధి విషయంలో, మూడో పంచవర్ష ప్రణాళిక అంతవ్యయప్రకారం 7.90 కోట్లరూపాయలు వ్యయపరచబడాలని నిర్ణయించబడింది. ఇందులో కేవేచ పద్ధతి పరిశ్రమలుచేసే సహాయం ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషనుకిస్తే విరాళంకూడా చేరిఉన్నది. ఇంకేకాదు పారిశ్రామిక, క్షేత్రాల నిర్మాణంకొరకు తోళ్ళ పరిశ్రమాభివృద్ధికొరకు, రాష్ట్రానికిస్తే ఇతర విరాళాలుకూడా ఈ మొత్తంలో చేరి ఉన్నాయి. వీటికేగాక, కేంద్ర ప్రభుత్వం భారీ గ్రామోద్యోగ పరిశ్రమలకూ పారిశ్రామిక సహకార సంస్థలకూ పరిశ్రమలకు మున్నగు ఇతర సంస్థలకు కూడా ఈ మొత్తంనుండే ఖర్చుపెట్టాల్సి ఉన్నది.

రోడ్ల నిర్మాణ విషయంలో మూడో ప్రణాళిక సందర్భంగా 270 మైళ్ళ విడివిగల గ్రామీణరోడ్లు నిర్మించడానికి 283 మైళ్ళ విడివిగల కంకర రోడ్లను నిర్మించడానికి 606 మైళ్ళ పొడవుగల తారురోడ్లు నిర్మించడానికి 57 మైళ్ళ విడివిగల సిమెంటు కాంక్రీటు రోడ్లను నిర్మించడానికి వివిధములైన 494 కట్టడాలను నిర్మించడానికి అంచనా వేయబడింది. ఇవన్నీ సాధ్యమౌతాయనే ఆశించబడుతున్నది. పైన పేర్కొన్న జాబితాలలో జిల్లా పరిషత్తులు నిర్మించే రోడ్లు చేర్చబడలేదు. మూడవ ప్రణాళిక కాలంలో రోడ్డు రవాణా కార్పొరేషనుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం 8 కోట్ల రూపాయలు సహాయంచేసింది. జాతీయ మొదలైనవి రోడ్డు రవాణా శాఖద్వారా మొత్తం 8800 మైళ్ళ విడివిగల రోడ్ల నిర్మాణం సాధించబడింది

విద్యారంగంలో 7.25 లక్షల మంది బాలబాలికలు మూడో ప్రణాళికాలంలో ప్రాథమిక విద్యాభ్యసనగుట్టలో ప్రవేశపెట్టబడ్డారు. మాధ్యమిక పాఠశాలల్లో 2.48 (లక్ష్యం 2.88 లక్షలు) లక్షలమంది బాలబాలికలు. ఉన్నత పాఠశాలల్లో 24.000 (లక్ష్యం 17,000) మంది బాలబాలికలు విశ్వవిద్యాలయాల్లో 17.000 మంది ప్రవేశపెట్టబడ్డారు. పాలిటెక్నిక్ విద్యలో కొంత ప్రత్యేక అభివృద్ధి పొందినదనడం ముదావహం. రాష్ట్రంలో 7 ఇంజనీరింగు కళాశాలలు. 22 పాలిటెక్నిక్ కళాశాలలు మూడవ ప్రణాళిక కాలంలో ప్రారంభించబడ్డాయి. 1961లో ఇంజనీరింగు కళాశాలల్లోని విద్యార్థుల సంఖ్య 1075 మందిగా, ఆ తర్వాత ఈ సంఖ్య 1765 వరకు పెరిగినది.

ప్రజారోగ్య శాఖలో వైద్య విద్య శిక్షణ కార్యక్రమానికి పంపబడించిన లక్ష్యాలు పూర్తయినాయి. కాని ఆస్పత్రులలో రోగుల పడక మంచాలు 6868 వరకు పెంచాలని లక్ష్యం పెట్టుకున్నా, అతరజులో 3888 వరకు మాత్రమే పెంచగల్గారు. ఇప్పుడు కంటి రక్షణ కల్పించడానికి ప్రారంభించబడ్డ నివారణ కార్యక్రమంలో నాటికి మారుపాళ్ళు పౌకర్యాలు సమకూర్చడానికి లక్ష్యం నిర్ణయించబడినప్పటికీ, ప్లాను ఆపాంతానికి 70 శాతం మాత్రమే విజయవంతం కాగలదని ఊహించవచ్చు ఇది కూడ లెక్కలమేర కేవాని నిజంగా పాటించిన విజయమూ అనే అనుమానం ఉంది.

మూడో ప్రణాళికలో చేపట్టబడ్డ జాతులకు, కులాలకు సంక్షేమ కార్యకలాపాల క్రింద 1.60 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. ఈ మొత్తంలో నుండి ఈ కులాల విద్యార్థులకు ఉచిత వేసతాలు స్కాలర్‌షిప్పులు, పాఠ్య గ్రంథాల కొనుగోలుకు అవకాశాలు ప్రధానంగా కల్పించవలసి ఉంది. కాని ఈ స్వల్ప కేటాయింపువల్లకూడా విద్యార్థులకు పూర్తిగా లాభం లభించలేదు. కేటాయించబడిన ఈ మొత్తంలో ఎంత వరకు వ్యయపరచబడిందో కావలసినకు నివేదించబడిన సమీక్షలో పేర్కొనబడలేదు.

స్త్రీశిశు జనాభ్యుదయకార్యాల విషయంతోనూ కాలపేరక్షుల సంక్షేమం విషయంలోనూ ఇంతేజరిగింది. ఈకార్యక్రమానికై కేటాయించబడిన 84-46 లక్షల స్వల్ప మొత్తంలో కొంతమేరకే ఖర్చుచేయబడిఉంటుంది సంక్షేమ కార్యక్రమం నిర్వహించే సిబ్బంది తక్కువగా ఉండడమే ఇందుకు ప్రధానకారణం.

నగరముల అభివృద్ధికి, రేడియో ప్రచార కార్యక్రమాలకూ, ఉద్యోగ లబ్ధికి ఎంతెతదవం కేటాయించబడింది ఈ వివేదికలో ఉదహరించలేదు. 1964తో పోల్చిచూస్తే 1965లో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిష్టరు చేసుకొన్న నిరుద్యోగ యువకుల సంఖ్య 2,27,067 మంది. ఈ సంఖ్యనుబట్టి చూడగా విద్యావంతులలో నిరుద్యోగ సమస్య తీవ్రతరంగా పరిష్కారమౌతున్నదని అభిప్రాయంతో చెప్పడానికి అవకాశం లేదు.

రాష్ట్రంలో ధరవరల పరిస్థితి అందోళన కలుగచేస్తున్నది. దాని విషయం సమగ్రమూ అభ్యర్థనీయమే లేదు. 1934తో పోల్చిచూస్తేనియ్యం, గోధుమ టోకుధరలు 1965లో స్వల్పంగా తగ్గినా (ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ఏర్పాటు వలన) కొన్ని రకాల వంటి ముతక ధాన్యాల ధరలు 26 1 32 01 శాతం వరకు పెరిగాయి పెసలు కందులు పెసలగలు చింతపండు వగైరాలవంటి అత్యవసర ఆహార పదార్థాల ధరలు 1964 నాటికంటె చివరి తింగా పెరిగిపోయాయి. టోకు ధరలే ఈవిధంగా హెచ్చయిన సందర్భంలో చిల్లర ధరలు మరీ విపరీతంగా హెచ్చుటలో ఆశ్చర్యంలేదు. ధరల హెచ్చుదల అరికట్టుటకు మూడవ ప్రణాళికలో జరిగిన కృషి ఫలించలేదనే అవాలి.

వెంటనే పైన పేర్కొన్న విషయాలన్నిటిలో స్పష్టమైన అభివృద్ధి సాధించబడి తేనే తప్ప రాష్ట్రానికి సంబంధించిన కాలుగో ప్రణాళికకు అనేక చిక్కులు తప్పవు. ఆత్యుదయానికి తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది. దీనికి ఇప్పుడు తీవ్రమైన ఆలోచన జరుగుతోంది. ముఖ్యంగా ఆహార ధాన్యాల వంట పెంచుటకు, తద్వారా ఆహార ధాన్యాల, ఇతర అవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించి నిర్దిష్ట విధానాన్ని రూపొందించి అమలుచేయుట లోనూ, దానిని ఆచరణలో పెట్టుటలోను కృతకృత్యులౌతారని ఆశించాలి

ఈవిధమైన కృషివల్ల రాష్ట్రాభివృద్ధి ప్రణాళిక కాలంలో రాష్ట్ర ఆర్థిక సాంఘికాభివృద్ధి పురోగతులు జరపడినట్లయితే రాష్ట్ర ఆదాయము, వ్యక్తి ఆదాయం అనుకొన్న మేరకు పెరుగుటకు అవకాశం ఏర్పడుతుంది.

పాకిస్తాన్ సైన్యంపై చైనాకు పలుకుబడి

కరాచి ఏప్రిల్ 12 (ఎ. పి)

పాకిస్తాన్ సైనికదళాలపై చైనా ప్రభావం క్రమేణా పెరుగుతున్నది.

తమ వద్ద చైనా ఆయుధాలు ఉన్నాయని అవసరమైన పక్షంలో స్వేచ్ఛగా మరికొన్ని ఆయుధాలు తెప్పించుకోగలమని పాకిస్తాన్ ప్రకటించడం, ఇటీవల చైనా ఆయుధాలను ప్రదర్శించడంవంటి చర్యలను జాగ్రత్తగా గమనిస్తున్న సైనిక నిపుణులు యీ విధమైన అభిప్రాయం వెలిబుచ్చారు.

ఇంతవరకు ప్రధానంగా అమెరికా సైనికసామగ్రిపై ఆధారపడుతూవచ్చిన పాకిస్తాన్ యీ యేడు జేనేవా సెక్రెట్‌లో చైనాకు 59 టాంకులను ప్రదర్శించినది.

అమెరికానుండి పొందిన ఎఫ్ 104 స్టార్ ఫైటర్ విమానాలు ఎఫ్ 86 సాబర్ జెట్ విమానాలతోపాటు పాకిస్తాన్ వైమానికి తయారైన కాలుగు మిగ్ 19 రకం విమానాలను కూడా ప్రదర్శించినది.

పాకిస్తాన్ ఇంతవరకు చైనా నుండి పొందిన సైనిక సామగ్రి వివరాలను పూర్తిగా ప్రకటించలేదని పెరేడ్‌లో ప్రదర్శించిన దానికంటే ఎక్కువ మొత్తంలోనే చైనా నుండి సైనిక సహాయం లభించినదని నిపుణులు అంటున్నారు.

చైనా తయారుచేసిన సుమారు 20 మిగ్-19 విమానాలు. సుమారు 20 పైగా టి-59 టాంకులు ప్రస్తుతం పాకిస్తాన్ తమకు పోటాటంలో పాల్గొనడానికి సిద్ధమైనస్థితిలో ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు.

తేలికరకం మరుతుపాకులను శత్రుఘ్నులను కూడా పాకిస్తాన్ చైనా నుండి దిగుమతి చేసుకున్నదని తెలుస్తున్నది.

మిగ్ విమానాలను నడపడానికై పాక్ సిబ్బందికి చైనాలో శిక్షణ ఇచ్చారు.

చైనా ఆయుధాలు యీ విధంగా భారీఎత్తున పాకిస్తాన్‌కు లభించడంవల్ల అమెరికా ప్రభావం సన్నగిల్లుతుందని పశ్చిమ వర్గాలవారు భావిస్తున్నారు. పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడాన్ని అమెరికా రాజకీయమైన అంశాలు విధించడానికి ఒక సాధనంగా వినియోగించినది. గత సెప్టెంబరో, యీ పాలధాన్నే వి ని యోగించి భారత-పాక్ పోరాట విరమణకు అమెరికా కృషిచేసినది. పోరాటం విరమించి, ఉభయ దేశాలలో శాంతి నెలకొనే వరకు సైనిక సహాయం నిలుపు చేయగలమని ఉభయ పక్షాలకు స్పష్టం చేసినది.

పాకిస్తాన్‌లో కాన్స్టిట్యూట్ సమాన్యాయం ఇగిరిపోతున్నదని, భారత దేశంతో తనకుగల వైరం దృష్ట్యా స్వప్రయోజనాల సాధనకై చైనా పాకిస్తాన్‌ను దువ్వుతున్నది. ఆయుధ సరఫరాల విషయంలో ప్రధానంగా అమెరికాపై ఆధారపడిన పాకిస్తాన్ మతపరమైన ఇబ్బందులతో పశ్చిమ మోతున్న చైనా తన వైపు తిప్పుకోలేదని పశ్చిమ రాజ్యాల సిద్ధాంతాన్ని కమ్యూనిస్టు చైనా ఛేదించివేసినది.

పాకిస్తాన్ సైన్యాలకు ఆయుధాలు సరఫరా చేయడానికి చైనా సాలుకి 30-50 మిలియన్ డాలర్ల కన్నా ఎక్కువ కర్చుకాదని, 1951 నుండి అమెరికా సహాయంతో భారీఎత్తున ఆయుధాలు సమకూర్చుకున్న పాకిస్తాన్‌కు ఇప్పుడు ప్రధానంగా చెడిపోయిన విడిభాగాలు సరఫరాచేస్తే పరిపోతుందని ఇందుకు ఎక్కువ మొత్తం కర్చుకాదని పరిశీలకులు అంటున్నారు.

పాకిస్తాన్ సైన్యాలలో—చైనాపట్ల ఎక్కువ అభిమానం ఉన్నట్లు కనపించడంలేదు ఇటీ ప్రెసిడెంట్ అయూబ్‌కు కావలసినది ఆయుధాలు అని కూటమినుండి లభించినా స్వీకరించడానికి అయూబ్ ప్రభుత్వం సిద్ధమే.

కొత్త విమానాలు విడిభాగాల సరఫరాను అమెరికా నిలిపి వేసినప్పటికీ పాకిస్తాన్ వైమానిక దళం, అమెరికా విమానాలన్నిమరమ్మతులు చేసి, వాటిని ఇప్పుడు మళ్ళీ పోరాటానికి సిద్ధమైన స్థితిలో ఉంచినది.

ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులను బహిష్కరించాలి

పార్టీ రహిత ప్రజాస్వామ్య వాదుల నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 11. (పి.టి.ఐ)

రాబోయే ఎన్నికలలో అన్నిపార్టీల అభ్యర్థులను బహిష్కరించాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ పార్టీరహిత ప్రజాస్వామ్యవాదుల రెండురోజుల సమావేశంలో నిన్నటిరోజున ఇక్కడ తీర్మానించారు.

సమావేశకర్త శ్రీ గోపరాజు రామచంద్రరావు చిన్నటిరోజున ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఎన్నికల వేడికల నిన్నటిని రాజకీయ పార్టీలే గుత్తకు పుచ్చుకొన్నాయని చెప్పారు. "నిజాయతీగల ప్రజాస్వామ్య వాదులు" ఎన్నికలలో పాల్గొనకుండా తరిమివేస్తున్నాయి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పరిస్థితి ఇది ప్రజాస్వామ్యాన్ని అటువంటి పార్టీ అధిపత్యంనుండి కాపాడడానికి "నిజాయితీగల ప్రజాస్వామ్యవాదులు" సంఖ్యా బాహుళ్యంలో ఎన్నికలలో పాల్గొని స్వచ్ఛమైన వర్గజాస్వామ్య సంప్రదాయాలను నెలకొల్పాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

రాజకీయ పార్టీలకు ఎలెక్షన్ గుర్తులను కేటాయించడంలో ఎన్నికల కమిషనరే అనుసరిస్తున్న వైఖరిలోని విశిష్టతను ప్రశ్నిస్తూ ఈ సమావేశంలో మరొక తీర్మానం ఆమోదించారు.

ఎన్నికల సందర్భంలో జరిగే దుబారా వ్యయాన్ని ఖండించారు అభ్యర్థులు డిపాజిట్ సొమ్మును హెచ్చించాలనే ప్రతిపాదనను వ్యతిరేకించారు.

ప్రభావ మంత్రిని పూర్తి నళ ఎన్నికలే రంప్రదాయాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ప్రజావాణి

ఆత్మకూర్ తాలూకాలో పశుగ్రాసం కొరత

అయ్యా!

మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూర్ తాలూకాలోని పెక్కు గ్రామాల రైతులు ప్రతి గ్రామం కొరత వల్ల పెక్కు యిబ్బందులకు లోనవుతున్నారు. రాష్ట్ర పశు సంవర్ధకశాఖ అధికారులు ఈ జిల్లాలోని కొన్ని తాలూకాలకు పశు గ్రాసం సరఫరా చేసినట్లు తెలియ వచ్చింది. అదే విధంగా ఆత్మకూర్ తాలూకాలోని గ్రామాల రైతులకు కూడ పశువుల మేతను సరఫరా చేసి వారి సమస్యలను పరిష్కరించవలసిందని అధికారులను కోరుతున్నాను.

పి. శ్యామసుందర్
మహబూబ్‌నగర్ జిల్లా (I) ఉద్యోగి

* * * *

మెట్రిక్ శిక్షణప

రెండు నెలలలో 16 వేలమంది అమెరికా సైనికులు హతం

500 విమానాలను కూడా కూల్చివేసినట్టు హోచిమిన్ ప్రకటన

హనోయ్, ఏప్రిల్ 12 (యుఎన్ ఐ)

వియత్నామ్ గెరిల్లాలు యీ సంవత్సరం మొదటి రెండు నెలల్లోను 16 వేల మంది అమెరికా సైనికులతో సహా మొత్తం 32 వేల మంది సైనికులను హతమార్చారని ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ ప్రకటించారు.

జపాన్‌కు చెందిన ఎన్.డి.ఎస్. టెలివిజన్ బృందానికి నిన్న ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో డాక్టర్ హోచిమిన్ పైవిషయం వెల్లడించారని ఉత్తర వియత్నామ్ వార్తా సంస్థ ప్రచురించినది

అదేకాలంలో 500 అమెరికా విమానాలను కూల్చివేసాయని 800 సైనిక వాహనాలను ధ్వంసం చేసాయని డాక్టర్ హోచిమిన్ చెప్పారు

టి. టి. కె. పై కోర్టు ధిక్కరణ నేరారోపణ

త్రోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిపై కోర్టు ధిక్కరణ నేరం ఆరోపిస్తూ శ్రీ పి. ఎస్. కాలాబ్రహ్మణ్యం చాకలు చేసిన దరఖాస్తును సుప్రీం కోర్టు నిన్న త్రోసిపుచ్చినది ఈ ఇద్దరికి సంబంధం కలిగిన బేరియం కెమికల్స్ సంస్థ కేసుకు సంబంధంగా ఈ దరఖాస్తును చాకలు చేసారు.

మెస్సర్స్ టి.టి. కృష్ణమాచారి కంపెనీతో తనకు వివిధమైన వ్యాపార సంబంధాలు లేవని శ్రీ కృష్ణమాచారి గత జనవరి 3వ తేదీ ప్రకటనలో చెప్పారనీ బేరియం కెమికల్స్ సంస్థ కేసు పరిశీలనాధీనంలో ఇది ఒక విషయం కాబట్టి ఆయన కోర్టు ధిక్కరణ నేరం చేసారని దరఖాస్తుదారు వాదం కేసు పంజాబ్ హైకోర్టు పరిశీలనలో ఉండగా ఇలాంటి ప్రకటన చేయడం కోర్టు ధిక్కరణ నేరం కాగలదన్న వాదాన్ని సుప్రీం కోర్టు త్రోసిపుచ్చింది

ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఉరుగ్వే పర్యటన

మాంటెవిడియో, ఉరుగ్వే ఏప్రిల్ 12 (ఎ.పి)

ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ షజార్ జిల్మాన్ మజారు అధికార పర్యటనపై జూన్ 20వ ఇక్కడికి వస్తారని విదేశాంగ మంత్రిలూయి విజాల్ జాగ్లి యో ప్రకటించారు.

ఉన్నత పాఠశాలకు శ్రీమతి లాల్ బహాదుర్ ప్రారంభోత్సవం

న్యూఢిల్లి, ఏప్రిల్ 12 (యుఎన్ ఐ)

శ్రీమతి లాల్ బహాదుర్ శాస్త్రి నిలోఖేరిలో (పంజాబ్) పతాతనధర్మ శాలి కల ఉన్నతపాఠశాలకు నిన్నటి రోజున పారంభోత్సవం జరిపారు

పంజాబ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి ఓంప్రభా జైన్ ప్రారంభోత్సవ సభకు హాజరైనారు.

పాఠశాల విద్యార్థినుల ఆరోగ్యం, ఇతర అవసరాలపట్ల పాలకవర్గం ఎక్కువ శ్రద్ధ వహించాలని ఈ సందర్భంలో శ్రీమతి లాల్ బహాదుర్ శాస్త్రి ఉపన్యసిస్తూ చెప్పారు. పాఠశాలలో అభ్యసించిన విద్యవల్ల వే విద్యార్థులుతమకిష్టమైన రూపొందించుకోవలసి ఉంటుందని ఆమె చెప్పారు,

శ్రీమతి ఓం ప్రభా జైన్ అభ్యర్థనపై శ్రీమతి లాల్ బహాదుర్ శాస్త్రి పాఠశాల ప్రారంభోత్సవం జరిపారు.

మహబూబ్ నగర్ సమితి ప్రాంతంలో పెరటితోటల పోటీ

మహబూబ్ నగర్, ఏప్రిల్ 12

మహబూబ్ నగర్ పంచాయతీసమితి అధ్యక్షుడు పెరటితోటల పోటీని నిర్వహించారు. ఈ పోటీనుంచి బహుమతి పరంగా జరిగింది దీనిలో పాల్గొనడానికి దరఖాస్తులుపంపిన 28 మందిలో ప్రభుత్వ కార్యాలయాలుకూడ ఉన్నవి

ఈ క్రిందివారితో పోటీ నిర్ణేతల సంఘం ఏర్పాటైనది సంఘసభ్యుల పేరు శ్రీ ఆర్. ప్రసాదరావు (జిల్లాపరిషత్ కార్యదర్శి) శ్రీ కోటేశ్వరరావు (జిల్లా వ్యవసాయ శాఖాధికారి) శ్రీ రామకృష్ణారెడ్డి మహబూబ్ నగర్ సమితి అధ్యక్షుడు శ్రీ డి శేఖర్ కుమార్ మహబూబ్ నగర్ సమితి వి డి వో. సంఘసభ్యులు ఈ నెల 12 తేదీలలో ఆయా ప్రాంతాలలోని పెరటితోటలను పరిశీలించి ఈ క్రింది పోటీ బార్లు పెరటితోటలు ఉత్తమమైనవిగా నిర్ణయించారు అవి ఇవి;—

జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయం ఆవరణ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ, శ్రీ మదన్ లాల్ ఇంటిఆవరణ జైలు ఆవరణ జైలు ఆవరణలో పెరటితోట పెంచడానికి డిప్యూటీ జైలర్ చేసిన కృషిపట్ల పోటీ నిర్ణేతల సంఘ సభ్యులు పెరటి తోటలను తనిఖీచేసే సమయంలో సమితి విస్తరణాధికారులు శ్రీయుతులు దత్తాత్రేయరావు ఉమామహేశ్వర రెడ్డి వారివెంట ఉన్నారు.

గ్రామాలలో ఉద్యోగావకాశాలు పెంచడం అత్యవసరం

పాపంపల్లి ఇంజనీరింగ్ వర్క్‌షాపును ప్రారంభిస్తూ శ్రీ గురుమూర్తి ప్రసంగం

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం ఏప్రిల్ 12

పట్టణానికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న పాపంపల్లి వద్ద నిర్మించబడిన "జనరల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్" నకు రాష్ట్రకార్మికమంత్రి శ్రీ బి వి గురుమూర్తి ప్రారంభోత్సవం చేశారు. జిల్లాకలెక్టరు శ్రీ వి. వారాయణరావు అధ్యక్షత వహించారు. గ్రామీణ పరిశ్రమల ప్రాశస్త్యం శ్రీ ఎ. చితంబరరెడ్డి వివరిస్తూ సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ ఆదనపు డైరెక్టరు శ్రీఅల్లాయార్ ఖాన్ నివేదిక చదివారు.

రవాణా కార్మికశాఖామంత్రి శ్రీ బి వి. గురుమూర్తి తన ప్రారంభోత్సవ ఉపన్యాసంలో ఈ విధంగా అన్నారు; "గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారు. వారందరికి పనులు కల్పించకపోతే పట్టణాలకు బయలుదేరి పట్టణాలలో సమస్యలు సృష్టిస్తారు అందువల్ల గ్రామీణ పరిశ్రమల ప్రోత్సాహంగాను ఈ పట్టణంలో శ్రీ చితంబరరెడ్డి ఆధిపత్యంక్రింద ఒకబోర్డును యేర్పరచాము. వారు కొన్ని గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పుతున్నారు గ్రామీణ పరిశ్రమలకు అవసరమైన పనిముట్లకు యెక్కడికో యెదురుచూస్తే ప్రయోజనంలేదు అందువల్లఅవసరమైన పనిముట్లు ఈ వర్క్‌షాపులో తయారు చేయబడుతున్నవి.

మనదేశం అభివృద్ధికావాలంటే కీలక పరిశ్రమలతోపాటు గ్రామీణ పరిశ్రమలు కూడా అభివృద్ధికావాలి కూలీలకు పని కల్పించి కామూ కొంతలాభం పొందే పారిశ్రామిక ధనిక వీదల మధ్యఅంతరం సాధ్యమైనంత తగ్గించడం ప్రభుత్వధ్యేయం కాము లాభపడుతూ పారిశ్రామిక వేత్తలు పనివారికి లాభం పంచిపెట్టాలి అందుకనే గ్రామీణపరిశ్రమల బోర్డులను మూడింటిలో ఒకటి అనంతపురంలో నెలకొల్పబడినది ఈ వర్క్‌షాపు దినదినాభివృద్ధి పొందుతూ తగిన పనిముట్లను ఉత్పత్తిచేస్తుందని ఆశించుచున్నాను" అని అన్నారు శ్రీ జి జయచంద్రుడు (డిప్యూటీడైరెక్టర్) వందన సమర్పణ చేశారు

మున్సిపల్ సిబ్బంది దుస్తుల భత్యం పెంచాలని విజ్ఞప్తి

జగిత్యాల మున్సిపల్ కార్మిక సంఘం లేఖ

జగిత్యాల, ఏప్రిల్ 12

జగిత్యాల మున్సిపల్ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సి ప్రభాకర్ పట్టణ మున్సిపాలిటీ కార్యదర్శికి ఈనెల 9న పంపిన ఒక లేఖలో మున్సిపల్ కార్మికులకు తువాళ్లు కొబ్బరిమాడ సబ్బులు సరఫరా చేయాలని దుస్తుల నిమిత్తం ఇస్తున్న 16 రూపాయల అలవెన్సును 25 రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేసారు

ఈ సందర్భంలో కార్మికులు చేసిన విజ్ఞప్తిపై మున్సిపల్ అధికారులు నిర్ణయంగైకొని ఆరుమాసాలు గడచినా అది అమలులోకి రానందుకు శ్రీ సి ప్రభాకర్ విచారాన్ని వెలడించారు అపరిష్కృతంగా నిలచివున్న ఈ వ్యవహారాన్ని సత్వరం పరిష్కరించవలసిందని ఆయన మున్సిపాలిటీ కార్యదర్శిని కోరారు.

జగిత్యాల మున్సిపాలిటీ కార్యదర్శికి శ్రీ సి. ప్రభాకర్ (కార్మిక సంఘ కార్యదర్శి) వ్రాసిన మరి ఒక లేఖలో లారీ డ్రైవర్లకు లారీలకు పరుకులు ఎత్తేవారికి కంపోస్టుడిపోలో కార్మికులకు లెలకు 5 రూపాయల ప్రత్యేక భత్యం మంజూరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1966 జనవరి 11న జి వో నెం 5-హెల్త్ గ్రామ జారీచేసిన ఉత్తర్వు వెంటనే అమలులోకి వచ్చేటట్టు చూడవలసిందని కోరారు. 15 మాసాలక్రితం జారీచేసిన ఉత్తర్వును జగిత్యాల మున్సిపాలిటీ ఇంతవరకు అమలు జరపనందుకు శ్రీ ప్రభాకర్ విచారాన్ని వ్యక్తం చేసారు

ఈ జి వో 1965 జనవరి 11వ తేదీ నుండి అమలులో ఉన్నట్టుగా పర్లోటూ సత్వరచర్యలు గైకొనవలసిందని ఆయన మున్సిపాలిటి కార్యదర్శికి విజ్ఞప్తి చేసారు ఉత్తర్వు జారీ అయిన తేదీ నుండి లారీ డ్రైవర్లు లారీలకు పరుకులు ఎత్తేవారు కంపోస్టు డిపోలో కార్మికులకు రావలసిన అలవెన్సు బకాయిలు మంజూరు ఆయ్యేటట్టు చూడవలసిందని మున్సిపల్ కార్మిక సంఘ కార్యదర్శి కోరారు.

విశాఖపట్నంలో మహావీర జయంతి

విశాఖపట్నం ఏప్రిల్ 11

స్థానిక శ్రీ జైన్ సంఘంవారి ఆధ్వర్యమున యీ నెల 9వ తేదీన శ్రీ మహావీర జయంత్యుత్సవం జరుపబడింది శ్రీ జైన్ మందిరంలో ఉదయం భగవాన్ శ్రీ మహావీర స్వామికి పూజలు భజనలు జరుపబడినవి సాయంత్రం ప్రకృతి చికిత్సా కేంద్రంలో శ్రీ ఉన్నవ వంకటరామారావు అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది సభా ప్రారంభమునకు ముందు శ్రీ కోటేశ్వరరావు బృందం వారి సంగీత కచేరి జరుపబడింది శ్రీ హీరాలాల్ జైన్ దైవ ప్రార్థన చేసారు,

జైన్ ధర్మంలోని ముఖ్య సిద్ధాంతమైన స్యాద్వాదమును సభాధ్యక్షులవారు వివరించారు,

శ్రీయుతులు ఎమ్, ఎల్ జైన్ ఘేవర్ చంద్ జీ -హీరాలాల్ జీ పీలా రామకృష్ణ శ్రీ మహావీరస్వామి జీవిత మండలి వివిధ ఘట్టములను వివరిస్తూ ప్రసంగించారు మాంసాహారం విడువవలసిన అవశ్యకతను నొక్కి వక్కాణించారు.

గోవధ నిషేధ బిలుమా, పశుపక్షి బలి నిషేధ నివారణ బిల్లును రాబోయే శాసన సభా సమావేశంలో ప్రవేశపెట్టి ఎట్టి జాప్యం చేయకుండా శాసనములు చేయవలెనని ప్రతి సంవత్సరం దేశంలోగల వధ శాలలన్నింటిని బైత్రశుద్ధ త్రయోదశివాడు మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఏకగ్రీవముగా తీర్మానించారు

20వ యేట నుండి జీవరక్షా ప్రచారం తదేక దీక్షతో కొనసాగించుచున్న శ్రీ పీలా రామకృష్ణ సంయుక్త కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ జీవరక్షా సంఘం గుంటూరు గారికి శ్రీ హీరాలాల్ జైనుగారు ఖద్దరు వస్త్రములు రు 116-00లు యిచ్చి సత్కారం చేసారు.

పంచవర్ష ప్రణాళికా ప్రచారశాఖ వారి జైనమందిరములు మహావీర స్వామి ఫిల్ములు ప్రదర్శించబడినవి.

శ్రీ హీరాలాల్ జైన్ వందన సమర్పణ చేసారు.

నిజామాబాదు-కాజీపేట బస్‌సర్వీసు ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఏప్రిల్ 12

నిజామాబాదు-కాజీపేట మధ్య ఆర్.టి.సి బస్ సర్వీసు (ఫాస్టు ప్యాసింజర్) ఈ నెల 10వ ప్రారంభమైనది ఈ బస్సు ఉదయం 4 గంటలకు నిజామాబాదులో బయలుదేరి పగలు 11-30లకు కాజీపేటకు చేరుతుంది మధ్యాహ్నం 1 గంటకు కాజీపేట రైల్వేస్టేషన్ వద్దనుండి బయలుదేరి రాత్రి 8 గంటలకు నిజామాబాదుకు తిరిగివస్తుంది ఈ బస్సులో ప్రయాణం చేయడానికి నిర్ణయించిన చార్జి 7 రూపాయలు.

ప్రణాళికా సంఘంతో అభిప్రాయభేదాలు లేవని సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లి ఏప్రిల్ 12 పి టి ఐ

వ్యవసాయరంగంలో అనుసరిస్తున్న విధానంపై ప్రణాళికా సంఘంతో తనకు "మౌలికవిభేదాలు" లేవని నేడు లోక్ సభలో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు

వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచడానికి అనుసరించే విధానాలపై మంత్రికి ప్రణాళికాసంఘానికి మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు ఉన్నట్టు పత్రికలలో వెలువడిన వార్తలను శ్రీ సి. ఆర్. చక్రవర్తి, మరికొందరు సభ్యులు మంత్రి దృష్టికి కొనితేగా, ఆయన పైవిధంగా ఖండించారు.

వ్యవసాయ రంగంలో పరపతి విధానానికి సంబంధించినంతవరకు, ప్రణాళికా సంఘం పూర్తిమద్దతు లభిస్తున్నందుకు ఆనందిస్తున్నామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు ఐఏ, రిజర్వుబ్యాంకు సొమ్ము సమకూర్చడం విషయంపై కొన్నిలోపాలు ఉన్నాయనీ, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ చటం క్రింద నెలకొల్పబడినది)

హైదరాబాద్ బి. హెచ్. డి. యూనిట్ ఓరియంటల్

సమూత్రాల రాజయ్యగారి జీవితంపై యూనిట్ ఓరియంటల్ వారు జారీ చేసిన 1496188 నెంబరు పాలసీ పోయినదనీ, ఈ రోజు నుంచి ఒక నెలరోజులలోగా మాకు అభ్యంతరాలేవి రానిపక్షంలో మరొకడుప్లికేటు పాలసీ జారీ చేయబడునుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

హైదరాబాద్ బి. రాము
18-4-1966 డివిజనల్ మేనేజర్
ఆర్. 3695

పొంగల్ పండుగకు కొత్త సరుకులు
N.N CLOTH MERCHANT
నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఫోన్: 41907

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ, హైద్రాబాద్

టెండర్ నోటీసు నెం॥ 3

ఈ క్రింద తెలిపిన పనికి సీలుచేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీయరు (లోకల్ అడ్మినిస్ట్రేషన్) హైద్రాబాదు వారికి దోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు విధము	దరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంటు వెల
1	2	3	4	5	6
1	వరంగల్ జిల్లాయందు మాడుపల్లి (P.W D road) నుండి దుగంది గ్రామము వరకు రోడ్డు నిర్మాణము పని	K 2	రూ॥ 1880	6 నెలలు (అరు మాసములు)	6-00+ 0-10 -5-10 (అమ్మకపు పన్నుతో సహా)
2	వరంగల్ జిల్లాయందు ఆరెపల్లి ద్వారా దాసాయిపేట్ నుండి హన్మకొండ నర్సంపేట్ రోడ్డు నిర్మాణము పని	K 2	రూ॥ 3250	6 నెలలు (అరు మాసములు)	10-00+ 0-20 -10-20 (అమ్మకపు పన్నుతో సహా)

గమనిక

1. టెండరు ఫారములు జారీచేయుటకు నిర్ణయించబడిన తేదీ	26-4-66 తేదీ మొదల 29-4-66 తేదీ వరకు ఆఫీసు పని చేయు సమయములో
2. టెండరు కావలసిన వారివద్ద నుండి దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ	25-4-66
3. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ	30-4-66 మ॥ 4 గం
4. టెండర్లు తెరచు తేదీ	30-4-66 మ॥ 4-30 గం॥

టెండరు ఫారములు కావలసిన వారు (ఇతరులకు మార్చు కూడనివి) సదరు టెండరు ఫారము క్రింద పైపట్టికలో చూపిన విధముగా వరంగలు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు గారికి చెల్లించి పొందిన చలాను రశీదులను సూపరింటెండింగ్ ఇంజనీయరు (లోకల్ అడ్మినిస్ట్రేషన్) హైద్రాబాదు, వారి కార్యాలయమునకు దాఖలు పరిచి పొందవచ్చును

అదర వివరములు టెండరు ఫారము చూచి తెలుసుకొనవచ్చును. టెండర్ డాక్యుమెంట్ల కొరకు చెల్లించ బడిన డబ్బు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టి. ఎస్. స్వామి
సూపరింటెండింగ్ ఇంజనీయర్
(లోకల్ అడ్మిని స్ట్రేషన్)
హైద్రాబాద్.

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకచేత మీరు చిన్న తనములో చెడుగాతిరిగినను లేకవయస్సుదాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తినుకొనుటవలన రోగము నయముకాక విసుగు చెందిన యెడల ఉదర మేహ ఖ్యాతి గాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రజిష్టర్డు సర్జన్ స్పెషలిస్టు

అలాగ విసుగుచెందిన జననేంద్రియ రోగములను నయముచేసిన జాతీయ చికిత్సలుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు

నరములయొక్క బలహీనతకు ముందువలె చేతకాక విద్యుచ్ఛక్తి యంత్రములవలన కూడా బాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు

సంప్రదించు సమయము : ఉ॥ 8 గంటలనుండి 1 గంట సా॥ 4 గంటలనుండి 9-30

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్ మనోహర్ టాకీసు సమీపమున
సికింద్రాబాద్

వ్యవసాయ కూలీలకు భూమిపై హక్కు

కలకబడిన తరగతుల సంఘం విజ్ఞప్తి

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, ఏప్రిల్ 11

షెడ్యూల్డు కులాలవారిలో అధిక సంఖ్యాకులు వ్యవసాయ కూలీలని వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంపట్ల వారు వేదనం చేసుకొంటున్న భూములు వారి సొంతమయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు ఇతర వెనుకబడిన తరగతుల సంఘం అభిప్రాయపడుతున్నది.

అప్పులభారాల నివారణ సంఘానికి సమర్పించిన ఒక వినతిపత్రంలో సంఘంపై సూచన చేసింది.

చేర్యం చేసుకొంటున్న రైతుకు భూమిపై యాజమాన్యాన్ని కల్పించకపోతే దేశం అంతటా ఉమ్మడి సహకార సేద్యాన్ని అమలు జరపాలని సంఘం సూచించినది.

మార్చి నెలలో 9 లక్షల టన్నుల ఆహారధాన్యం దిగుమతి

న్యూఢిల్లి, ఏప్రిల్ 12

దేశ రేవులలో గత మార్చిలో 9 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి అయ్యాయి ఇంతకుముందు 5 నెలల్లో మా యింత మొత్తంలో ఆహార ధాన్యాలు దిగుమతి అవలేదు. దీనికి తోడు సుమారు 68 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు కూడా దిగుమతి అయాయి.

విశాఖపట్టణం రేవులో పది రోజుల పాటు సమ్మె జరగడం కారణంగా విశాఖపట్టణం, కలకత్తా రేవులలో పాకలుండి సరుకు దింపడంలో యిబ్బందులు కలిగినా మొత్తంమీద హెచ్చు మొత్తంలో భారతరేవులలో హెచ్చు మొత్తం దిగుమతి కావడం గమనార్హం.

బ్యాంకుల లాభాలు 8 శాతం పెరుగుదల

బొంబాయి, ఏప్రిల్ 12 (యు ఎన్.ఐ)

1965 సంవత్సరంలో దేశంలోని షెడ్యూల్డు బ్యాంకుల లాభాలు 8 శాతం పెరిగాయని అఖిలభారత బ్యాంకుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె, ఎం, డి ఏకర్సీ చెప్పారు.

సమాఖ్య వార్షిక సమావేశంలో మాట్లాడుతూ 1964లో బ్యాంకుల లాభాలు 11 కోట్ల 84 లక్షలుకాగా 1965లో బ్యాంకుల లాభాలు 12 కోట్ల 85 లక్షలకు పెరిగాయని ఆయన చెప్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతోసహా 14 పెద్ద బ్యాంకులు అందచేసిన లేఖల ఆధారంగా అయనప్రకటన చేశారు. బ్యాంక్ రేటు పెంచడంవల్ల బ్యాంకుల అదనపు లాభాలలో ఉన్న సొమ్మును సక్రమైన విధంగా వినియోగించుకోవడంవల్ల యీ విధంగాలాభాలు పెరిగాయని శ్రీ ఏకర్సీ అన్నారు

ఖమ్మం జిల్లాలో కలరా వల్ల 17 మందిమరణం

ఖమ్మం, ఏప్రిల్ 11

కొండలంగోపవరల గిరిజనుల శిబిరంలో వ్యాపించిన కలరా వ్యాధి అదుపులోకి వచ్చినట్టు ఖమ్మం జిల్లా ఆరోగ్యశాఖాధికారి ఈ నెల 6వ ఇక్కడ వెల్లడించారు కలరా వ్యాధి 48 మందికి సోకగా వారిలో 17 మందిమృతి చెందారని ఆయన తెలిపారు.

జంట రైలు మార్గం నిర్మాణంలో కూలీలు పని చేయడానికై కార్మికులు వేలాదిగా మండి వచ్చారని కలరా [illegible] గ్రామానికి [illegible] ఆరోగ్యశాఖాధికారి [illegible]

ఆకాశవాణి

గురువారం 14-4-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి (విజయవాడనుండి రిలే) 7-30 మీనాక్షి రామబాధన్ 7-45 సంగీత శిక్ష 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన. విపాద సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 మగం సంగీత్. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 అలిబాబాచెస్, బృందం కవ్వాలీ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-30 ప్రాణి ప్రపంచము 6-35 గ్రామలక్ష్మి 6-50 జాలవిహార్ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ఎప్పుడాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-10 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విశ్రామసంగీతం 7-30 చతురంగం (విజయవాడ నుండి రిలే) 7-45 రాగం, తానం పల్లవి 8-40 లలూఫట్ హుస్సేన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (మద్రాస్ నుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన పేటీబావన. అనగనగ మను. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

కడప.మీ (1000 కిలోసై)

విశాఖపట్నం

కడప.మీ (1000 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

[illegible] (9865 కిలోసై)

[illegible] మాత్రమే)

[illegible] హైదరాబాద్ ఎ వలె

7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 మీనాక్షి రామబాధన్ 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 మీనాక్షి రామబాధన్ 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-00 మేధయ్య పద్యాలు 8-50 హైదరాబాద్ ఎ వలె 9-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన. పేటీ బావన. అనగనగ మను. ప్రసార సమాప్తి.

విజయవాడ

267.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, సుప్రభాతం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని దాశరథి శతకం 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ 7-45 అల్లం గోపేశ్వరరావుగారి వాద్యం 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పి రమణ కుమారి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే) 1-00 పి రమణకుమారి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-30 [illegible] ప్రకటనలు 6-35 గ్రామలక్ష్మి. జాలవిహార్ (హైదరాబాద్ నుండి రిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-25 ఎప్పుడాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్యప్రకటనలు. విశ్రామ సంగీతం 7-30 చతురంగం 7-45 రాగం, తానం పల్లవి (హైదరాబాద్ నుండి రిలే) 8-40 చిత్రతరంగిణి పిల్లల సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి. గాత్రం (మద్రాస్ నుండి రిలే) 10-30 ఆంగ్లములో [illegible] వాతావరణ సూచన [illegible] సమాప్తి.

గ్రామీణ స్వామ్యవ్యతిరేక శక్తులను అణచివేయాలని యువకులకు ఉద్బోధ

[ఆంధ్రభూమి ప్రతినిధి]

విజయవాడ, ఏప్రిల్ 11

"పెద్దలు త్యాగాలుచేసి, అనేక కష్టనష్టాలకులోనై స్వాతంత్ర్యాన్ని సాధించారు వచ్చిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచుకొనుటకు యువకులు ముందుకురావాలి నేడు దేశంలో తలయెత్తి ప్రజాస్వామ్యానికి ముప్పుతెస్తున్న అరాచకశక్తులను అణచివేయుటకు యువకులు తీవ్రకృషి చేయాలి లేనిచో దేశస్వాతంత్ర్యానికి ముప్పుతప్పదు" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లుకలాపు అక్కుణదాసు దివిసీమ యువజన కాంగ్రెసు మహాసభలను ప్రారంభిస్తూ యువకులకు హెచ్చరిక చేశారు.

17 సంవత్సరములుగ యువకుల వైజ్ఞానిక అభివృద్ధికి కృషిచేసిన దివిసీమ యువజన కాంగ్రెసు వార్షిక సభకు కోడూరు గ్రామంలో అతి వైభవంగా జరిగినాయి సభలకు ముందు బాయకులను పూలతో సత్కరించారు.

దివిసీమలూలా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సర్దిపేని వెంకటసుబ్బారావు జాతీయ పతాకను యెగురవేశారు. కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారి అధ్యక్షతన సహించుచూ యువజన కార్యకర్తలు గ్రామాలలో తిరిగి పేదల కష్టాలను తెలిసికొని వారికి సహాయం చేయుటకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లండి తిరుపతయ్య [illegible] అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ యువకులకర్తవ్యాన్ని గురించి వివరించారు. కోడూరు పిర్కా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేపల్లి వెంకటసుబ్బారావు గ్రామయువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కడవకొల్లు శివరామయ్య స్వాగతం చెప్పారు

ప్రతినిధుల సమావేశంలో యువజన కాంగ్రెసు శిక్షణ శిబిరాన్ని నడిపించడానికి పేదవారిలో జననాయకులను గురించి నిరుద్యోగ సమస్యను గురించి దివి సీమ ప్రాంతంలో సర్వేచేయటానికి తీర్మానించారు. యువజన కాంగ్రెసుకు నూతన కార్యవర్గాన్ని యెన్నుకున్నారు

కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

అవనిగడ్డ బ్లాక్ కార్యకర్తల సమావేశంలో క

ఎన్నికలలో కాంగ్రెస్‌కు విజయం తథ్యమని కామరాజ్ విశ్వాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ.)

కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికలలో అఖండవిజయం చేకూరగలదని తాను దృఢంగా విశ్వసిస్తున్నట్టు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ఇక్కడ చెప్పారు.

వివిధపార్టీల వాయకులతో శ్రీకామరాజ్ ఇదివరకే చర్చలుజరిపారు. కాంగ్రెస్ పరాజయం పొందుతుందని కొందరు జోస్యంచెప్పే రాష్ట్రాలలో కూడా, అపజయాన్ని కంటించడంలేదని శ్రీ కామరాజ్ అన్నారు.

ఉదాహరణకు, పశ్చిమబెంగాల్‌లో 1957-1962సంవత్సరాలమధ్యకాలంలో అనేక హింసాత్మకచర్యలు దౌర్జన్య సంఘటనలుజరిగినాయి. ఇవన్నీటికీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, అధికార సభ్యులతో విజయాన్ని సాధించింది.

మద్రాసులో డి.ఎం.కె. ఎక్కువ పటిష్ఠంగా ఉన్నదని, అధికారం నుండి కాంగ్రెస్‌ను తొలగించవచ్చునని సిద్ధిలో కొందరు భావిస్తున్నారని శ్రీ కామరాజ్ చెప్పారు. ఆయన ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. కాంగ్రెస్ కమెరాలిటీ తథ్యమని శ్రీకామరాజ్ వక్కాణించారు.

కేరళలో కాంగ్రెస్ పార్టీకి గల అవకాశాలను గురించి ప్రశ్నించగా, "ఇప్పుడే చెప్పడం సాధ్యంకాదని" శ్రీ కామరాజ్ సమాధానమిచ్చారు.

ఒరిస్సాలో కాంగ్రెస్ గెలుపు నిస్సందేహమని అయన చెప్పారు.

"రాబోయే ఎన్నికలలో మీరుపోటీ చేస్తారా" అని ప్రశ్నించినపుడు "ఇంకా చాలా వ్యవధి ఉన్నదని" శ్రీ కామరాజ్ జవాబు చెప్పారు.

రోగగ్రస్తమైన గుండెకు బదులు మరో గుండెను అతకడానికి యత్నం

చెక్ శస్త్ర వైద్యుల కృషి

ప్రాగ్, ఏప్రిల్ 12

గుండెలో రోగగ్రస్తమైనకవాటాన్ని తీసివేసి దాని స్థానంలో కృత్రిమ కవాటాన్ని అతకడంలో తాము కృతకృత్యులైనట్టు చెకోస్లొవాక్ శస్త్రవైద్యుడు జాన్ నోవక్ బ్రాతో ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పుడు మేము రెండు ప్రధాన విషయాలను గూర్చి కృషి చేస్తున్నాము. మొదటిది గుండెను తీసివేసి రోగి శరీరానికి కృత్రిమ గుండెను అతకడం; రెండవది అరోగ్యవంతుని గుండెను ఒక రోగికి మార్చడం.

కృత్రిమగుండెను తయారు చేయడానికి ప్లాస్టిక్లూ ఎలక్ట్రానిక్ సాధనాలు శాస్త్రవేత్తలు కలసి చాలా కాలం కృషి చేయాలి. ఈ కృషి ఇప్పుడుజరుగుతుంది.

ఇక రెండవది ఒకని గుండెను యింకొకనికి అతకడమనేది చాలా క్లిష్టమైన పని అంతేకాదు, ఆ విధంగా అతికిన గుండె శారీరక ప్రక్రియలకు ఏ విధంగా తట్టుకుని నిలబడుతుందనేది ఒక సమస్య దీనికి ముందు మా లేబరేటరీలో ప్రయోగార్థమై కుక్కల గుండెలను పైకితీసి మళ్ళీ వాటిస్థానంలో అతికేము. ఇది అయ్యపడమైంది. కుక్కలు బతికి ఆరోగ్యంగా వున్నాయి. తరువాత, ఒక కుక్క గుండెను యింకొకకుక్కకు అతికి చూస్తాము.

"శరీరానికి బయట కృత్రిమ గుండె నుంచి దాని సాయంతో రోగికి కొన్ని గంటలపేపు రక్తప్రసారాన్ని కొనసాగించడం యిప్పుడు సాధ్యమవుతుంది. భవిష్యత్తులో రోగగ్రస్తమైన గుండెను తీసివేసి దానిస్థానంలో కృత్రిమగుండెను అతకవచ్చునని ఆశిస్తున్నాము. ఇక ఒకని గుండెను యింకొనికి అతకడమంటే ఏదైనా ప్రమాదంవల్ల ఆకస్మికంగా చనిపోయిన వ్యక్తియొక్క ఆరోగ్యవంతమైన గుండెను రోగికి అతకడమన్నమాట. ఈ కృషి యిప్పుడు ప్రారంభ దశలో వుంది. త్వరలోనే కుక్కలపై యీ ప్రయోగం జరుగుతుంది.

బాపూజీ యువజన సంఘ ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 12

హైదరాబాదులో నిన్న బాడిగూడాలోగల చిత్రాల్ నగర్‌లో బాపజీ సభ్యుడు శ్రీటి. అంజయ్య కిందటి ఆదివారం పాయంత్రం 6 గంటలకు బాపూజీ యువజనసంఘమునకు ప్రారంభోత్సవం జరిపారు.

బాపూజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వరసిహాఅతురతురాజా ప్రసంగిస్తూ తమ జిల్లాలో మరుగుదొడ్లు నిర్మాణం జరగలేదని, నీటియొద్దనిరసిస్తుందని పేర్కొంటూ, సత్వర చర్యలు తీసుకోవాలని పుతపాలకు సంఘం అధికారులకు విజ్ఞప్తి చేశారు. రేషన్ షాపులలో పేద ప్రజలకు బియ్యం దొరకడం చాలా కష్టంగా వుందని అయన చెప్పారు.

శ్రీ టి. అంజయ్య బహిరంగసభలో ఉపన్యసిస్తూ స్థానికప్రజల ఇబ్బందులను తొలగించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడానికి వాగ్దానం చేశారు

శ్రీ ఆర్. పోచయ్య ప్రసంగిస్తూ దళితజాతుల సంఘసభ్యులు ఐకమత్యాన్ని అలవరచుకొనవలసిన ఆగత్యాన్ని ఉద్బోధించారు

వీధులపై సభాయార్థం శ్రీ చిత్రాల నరసింహం భూజానం చేసినందువల్ల దీనికి చిత్రాల్ నగర్ అని నామకరణం చేశారు.

భవనం నిర్మాణానికి నిజామాబాద్ డి.సి.సి. నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఏప్రిల్ 12

కామారెడ్డిలో జరుగనున్న రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించవలసిందని కేంద్ర మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కోరుతూ నిజామాబాద్ జిలా కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానం చేసింది. సమావేశానికి డి.సి.సి అధ్యక్షుడు డాక్టర్ కె.వి. రెడ్డి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ భవనం నిర్మించడానికి దీని నిమిత్తం మమూరు రెండు లక్షల రూపాయల నిధిని సమకూర్చడానికి సమావేశం నిశ్చయించింది. సమావేశానికి జిలా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు.

డిచ్‌పల్లి సమితి ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు అక్రమం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 12

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ శాఖలకు నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి సమితిశాఖ సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీన జరిగింది. 1966వ సంవత్సరపు నిర్వాహకులు జమాఖర్చులను తెల్పకుండా ఎన్నికలు జరపినందువల్ల ఈచర్య నియమావళికి విరుద్ధమైంది. సమితిసాభ్యులనుసరి చిన అక్రమనిర్ణయానికి కొందరు సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఈ ఎన్నికలు క్రమవిరుద్ధమైనవని నిజామాబాద్ జిల్లా శాఖ పరిగణించి డిచ్‌పల్లి సమితి శాఖ మాతృ కార్యవర్గం నిర్ణయమంగా ఎన్నికైనట్టిదిగాదని ప్రకటించింది.

హైస్కూళ్ళలో మొదటి గ్రేడ్ హిందీ పండితుల ఏర్పాటుకై విజ్ఞప్తి

విద్యామంత్రికి మెమొరాండం సమర్పణ

గుంటూరు, ఏప్రిల్ 12

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి తరపున ఒక రాయబారవర్గం గుంటూరుజిల్లా నుండి అసెంబ్లీ సభ్యుడు శ్రీ వెన్నపూసటి రెడ్డెమ్మ నాయకత్వాన గత నెల 29న రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డిని కలుసుకొని ప్రతి హైస్కూలులోను హాయర్ సెకండరీ స్కూళ్ళలోను మొదటగ్రేడ్ హిందీ పండితుని పదవిని వెంటనే ఏర్పాటు చేయకోరుతూ మెమొరాండాన్ని అందచేసినట్టు మండలి కార్యదర్శి శ్రీ లావేటి కోటేశ్వరరావు ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వం ఈసంవత్సరం బడ్జెట్‌లో దీని నిమిత్తం 10 లక్షల రూపాయల మొత్తాన్ని కేటాయించినట్టుమన్నా త్వరలోనే ఉత్తర్వులు జారీ అయ్యేటట్టు చూడగలవని విద్యామంత్రి శ్రీ హామీ యిచ్చినట్టు శ్రీ కోటేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోని హిందీ పండితుల తరపున మండలికృతజ్ఞతలు విద్యామంత్రి కృతజ్ఞత తెలుపుతూ పార్టీని ప్రకటించారాయన.

రామ్‌నగర్ బస్తీ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

రామ్‌నగర్ బస్తీ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు.

సలహాదారు— శ్రీ యం. నారాయణ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్. శ్రీహరిరావు, వై. సంజీవరావు ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ శ్రీ ఎ. ఎల్. శివరాజ్, వి. మోహన్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ బి. ఆనందరావు కోశాధికారి శ్రీ డి. ముత్యాలు. వ్యాయామ క్రీడలు సాంస్కృతిక గ్రంథాలయశాఖల కార్యదర్శులు శ్రీయుతులు యం. యాదగిరి ఎ. మలేశ్ బి. యాదగిరి బి. హెచ్. కుమార్ వాలంటీర్ల కమాండర్ శ్రీ ఆర్. తులసీదాస్ కార్యనిర్వాహక వర్గ సభ్యులు.— శ్రీయుతులు కె. హెచ్. రామమూర్తి ఎస్. రామచందర్ నాయుడు బి. యాదగిరి ఆర్. ప్రేమ్ కుమార్ బి. దయానందర్, ఎ. శ్రీపతి ఎ. నరసింహ.

గుంటూరు జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాలకు స్వతంత్ర పార్టీ పోటీ

గుంటూరు, ఏప్రిల్ 12

1967లో జరుగనున్న జనరల్ ఎన్నికలలో గుంటూరు జిలాలోని 24 అసెంబ్లీ స్థానాలలో 13 స్థానాలకు మూడు పార్లమెంట్ స్థానాలలో ఒక స్థానానికి సర్వరాయపేట పార్లమెంటరీ నియోజకవర్గంలోను పోటీకి పార్టీ అభ్యర్థులను ఏర్పాటు చేయడానికి స్వతంత్ర పార్టీ గుంటూరుజిల్లా శాఖ నిశ్చయించింది.

జనరల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులుగా పోటీచేయువారిలో శ్రీయుతులు తేళ్ళ కృష్ణమ్మ ఎ. వి. చౌదరి ఉండగలరని తెలుస్తున్నది. ఈ సందర్భంలో జరిగిన స్వతంత్రపార్టీ జిల్లాశాఖ కార్యవర్గం కమిటీ అధ్యక్షులు సంయుక్త సమావేశానికి పార్టీ జిలాశాఖ అధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి అధ్యక్షత వహించారు

వచ్చేవారం 6వ తేదీనుండి మేదర మెట్లలో రాజకీయ పాఠశాల నిర్వహించడానికి సమావేశం నిశ్చయించింది. పాఠశాలకు ఏర్పాటు చేయడానికి పాఠశాలలో శిక్షణపొందే విద్యార్థులను ఎంపిక చేయడానికి శ్రీయుతులు వి. రత్తయ్య, పి. రామమూర్తిలతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

మే మూడవవారంలో గుంటూరు జిల్లా రాజకీయ మహాసభ జరపడానికి సంయుక్త సమావేశం నిర్ణయం గైకొన్నది. సమావేశానికి హాజరైన వారిలో స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ గొతు లచ్చన్న, జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ వి. శివయ్య, శ్రీ వి. వెంకటేశ్వరరావు శ్రీ పి. రత్తయ్య, శ్రీ పి. రామమూర్తి, శ్రీ పి. శివరామకృష్ణయ్య, శ్రీ ఆర్. వి. చౌదరి కలరు.

లైబ్రరీ అధార్టీకి బాలసరస్వతి భాషా నిలయం అప్పగింత

హైదరాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్రమంతటిలోను మిక్కిలి పురాతనమైన గ్రంథాలయాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచి, హైదరాబాదునగరంలోని గౌలిగూడలో దాదాపు 46 సంవత్సరాలనుండి కొనసాగుతున్న శ్రీ బాలసరస్వతి ఆంధ్ర భాషానిలయమును, కిందటిసెలాఖరున గ్రంథాలయ అవరణలో జరిగిన ప్రత్యేక సదస్సులో లోకల్ లైబ్రరి అధారిటీకి అప్పగించారు. బాలసరస్వతి ఆంధ్ర భాషానిలయం మాజీ కార్యదర్శి, ఆర్థికమంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి సభాధ్యక్షత వహించారు జిల్లాగ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి స్థానీయ మండలి అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ కె. రాఘవరెడ్డి పలువురు స్థానిక ప్రముఖులు హాజరైనారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ గ్రంథాలయ నివేదికను చదివారు గ్రంథాలయం అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ కొత్తూరి శీతయ్యగుప్త అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ గ్రంథాలయం కొనసాగించడం యిష్టమైన సేవను డాక్టరు చెన్నారెడ్డి ప్రశంసించారు.

అక్రమ రవాణా వస్తువుల స్వాధీనం

మద్రాసు, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ.)

సుమారు పదివేలరూపాయలు విలువ చేసే రిస్టువాచీలు బటలు, ఫేస్‌పౌడర్ టిన్నులు, నెంటునీసాలను గతఆదివారం రాత్రి పోలీసులు ఇక్కడ రెండుటాక్సీలనుండి పట్టివేసారు.

మా మూలు కంటె ఎక్కువమందికూర్చొనిఉన్న టాక్సీలు త్యాగరాయనగర్ ప్రాంతంలో రోడ్డుకు కడివైపున అతివేగంగా పోతుండగా, పోలీసు ఇన్స్పెక్టర్ అనుమానించి వాటిని వెంటాడి ఆటకాయించారు.

టాక్సీలలో పట్టుబడిన వస్తువులు సింగపూర్ నుండి అక్రమరవాణా చేసినవని తెలుస్తున్నారు.

అబ్దుల్ కరీమ్ అనేవ్యక్తితో సహా మొత్తం నలుగురిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

తుంగభద్ర ప్రాజెక్టునుండి ఖర్చుకుతగ్గ ప్రయోజనాలను సాధించాలని సూచన

మ్యాడిక్లి, ఏప్రిల్ 12

కేరళలోని భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా కల్పించబడిన సేద్యపునీటి సౌకర్యాల వినియోగానికి సంబంధించిన సమస్యలనుగురించి పరిణామిక సంఘం మూడవసారి కార్యక్రమ సమీక్షక సంఘం క్షేత్రి పరిశీలన జరిపింది. ఈ పరిశీలన నిమిత్తం రాష్ట్రాల వారీగా ఏర్పడిన పాత్రికేయులను ఎన్నిక చేశారు ఆంధ్ర పత్రికే. మైసూరు రాష్ట్రాలలో తుంగభద్ర ప్రాజెక్టునుగురించి పరిశీలన జరిపారు సేద్యపునీటిసౌకర్యాలుపూర్తిగా వినియోగించబడకుండా వుండడాన్ని గురించే గాక యీ ప్రాజెక్టుల నిర్వహణకయ్యే ఖర్చు వాటివల్ల కలిగే ప్రయోజనాలను గురించికూడా యీ సంఘం పరిశీలన జరిపింది. ఈ ప్రాజెక్టులను నిర్మించడం ఫలితంగా ప్రజలుఖ్యానికవస్తులరూపంలో వస్తే ఆదాయాన్ని గురించి ప్రాజెక్టు ప్రాంతాల ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్షంగా పరోక్షంగా కానవచ్చే ప్రభావాన్ని గురించికూడా పరిశీలన సాగింది. ప్రతి ప్రాజెక్టుకూ ఆ ప్రాజెక్టువల్ల ప్రయోజనం కలిగే ప్రాంతాలలో ఒక్కొక్క జిల్లాలో యీ సంఘం పరిశీలన సాగించింది తుంగభద్ర ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు జిల్లాలోనూ మైసూరులో రాయచూర్ జిల్లాలోనూ పరిశీలన సాగింది

ప్రాజెక్టు నిర్మాణం

రాయలసీమ, రాయచూర్ లలో ఆహార కొరత ప్రాంతాల ప్రయోజనార్థం తుంగభద్ర ప్రాజెక్టును నిర్మించాలని 1860 లో సర్ ఆర్థర్ కాటన్ సూచించారని యీ ప్రాజెక్టు సంగ్రహ చరిత్రను వివరిస్తూ యీ సంఘం పేర్కొన్నది 108 కోట్ల రూపాయల ఖర్చుతో యీ ప్రాజెక్టు 1958 వ సంవత్సరం మధ్యలో పూర్తయింది. అందులో సేద్యపు నీటి సౌకర్యాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు భాగం నిర్మాణానికి రు. 66.76 కోట్లు ఖర్చయింది. ఈ ప్రాజెక్టు క్రింద (1) మల్లాపురం వద్ద ఒక జలాశయం (2) బళ్లారి కర్నూలు జిల్లాలలో 217 మైళ్ళ నిడివైన కుడివైపు కాలువ (3) రాయచూరు జిల్లాలో 127 మైళ్ళ నిడివైన ఎడమగట్టుకాలువ, (4) బళ్లారి అనంతపురం జిల్లాలలో 132 మైళ్ళ నిడివైన ఎగువ కాలువ. (5) ఈ కాలువలనించి నీటిని తోడివేసే అనేక పిల్లకాలువలూ (6) కాలువ పొడుగునా వివిధ ప్రాంతాలలో విద్యుదుత్పాదనకు ఏర్పాట్లూ గావించబడ్డాయి. కూలివని వారు చాలినంతమంది లేకపోవడంవల్లా పంట కాలువలనుకూడా త్రవ్వవలసి వచ్చినందున ప్రాజెక్టు నిర్మాణపు ఖర్చు పెరిగింది 1963-64 నాటికి అన్ని కాలువలూ పిల్లకాలువల త్రవ్వకం పని పూర్తయింది.

రు 11-90 కోట్లు ఖర్చయ్యే ఎగువ కాలువ రెండవ దశ కార్యక్రమాలకు రు 5-43 కోట్లు ఖర్చయ్యే ఎడమగట్టు జలవిద్యుత్పథకం రెండవ దశ కార్యక్రమాలకూ యింకా ప్రభుత్వ మంజూరు లభించలేదు. ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం మీద 82 88 480 ఎకరాల భూవిస్తీర్ణానికి సేద్యపునీటి సౌకర్యాలు లభిస్తాయి

వీలైనంత హెచ్చు విస్తీర్ణానికి సేద్యపునీటి సౌకర్యం కల్పించడమే యీ ప్రాజెక్టు ప్రాథమిక లక్ష్యమని కార్యక్రమ సమీక్షా సంఘం పేర్కొన్నది. అంటే ఆహారకొరతను నివారించడమే ప్రధాన లక్ష్యమని యీ సంఘం పేర్కొన్నది అయితే, అధికారులు నీటివిరుపా చాణీలనూ, అభివృద్ధిపన్నునూ వీలైనంత త్వరగా రాబట్టాలని ఆతురత పడుతున్నట్లు కనిపిస్తోందని యీ సంఘం పేర్కొన్నది. అభివృద్ధి పన్నుకు రైతులు విముఖంగా వున్నారు. అయితే 1966వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సేద్యపు నీటి సౌకర్యాలకల్పన చట్టం క్రింద సేద్యపు నీటి సౌకర్యాలు పొందే భూములపై అభివృద్ధిపన్ను విధించబడుతూనే వుంది.

నిర్మాణపు ఖర్చులు

ప్రాజెక్టు నిర్మాణపు ఖర్చులనుగురించి కూడా యీ సంఘం సమగ్రమైన పరిశీలన జరిపింది. తుంగభద్ర, గంగాపూర్ మహారాష్ట్ర ప్రాజెక్టుల విషయములో నిర్మాణపు ఖర్చులు అత్యధికంగా వున్నాయని యీ సంఘం పేర్కొన్నది. తుంగభద్ర ప్రాజెక్టు క్రింద సేద్యపు నీటి సౌకర్యాల కల్పన కార్యక్రమాలకు రు. 66.75 కోట్లు ఖర్చయింది. అంటే నిర్మాణం ఖర్చు ఎకరాకు 817 రూపాయలు అయింది. ఈ ప్రాజెక్టు క్రింద సేద్యపు నీటి సౌకర్యాలు పొందిన ప్రాంతం విస్తీర్ణం 8 21 000 ఎకరాలు ఉంటుందని అంచనా.

అంతరాష్ట్రీయప్రాజెక్టులయినందున తుంగభద్ర ప్రాజెక్టు విషయంలోనున్న ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసిందని. అప్పటి హైదరాబాదుఉమ్మడి మదరాసు రాష్ట్రాల మధ్య జలవిభజనాయాల కారణగా యీ ప్రాజెక్టుకు సమూహాలు రూపొందించడంలో మా నిర్మాణపు పని లోనూ జాప్యమయింది కార్యక్రమ సమీక్షా సంఘం వివరించింది మద్రాసు రాష్ట్రంలో దిగువభవానీ ప్రాజెక్టు విషయంలోతన్నుకుంగభద్రతోసహా తక్కిన విదు ప్రాజెక్టుల విషయంలోనూ పంటకాలువల నిర్మాణాలు అభివృద్ధిగాగల కాలువ నిటికి మధ్య పొంతన లేకపోయిందని యీ సంఘం అభిప్రాయపడింది. తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో రెండు విపరీత పరిస్థితులు ఏర్పడ్డాయి యీ సంఘం పేర్కొన్నది. ఎడమవైపు కాలువ విషయంలో పిల్లకాలువల నిర్మాణకన్న పెద్ద కాలువల నిర్మాణం చురుకుగా సాగిపోయిందని. కుడివైపు కాలువ విషయంలో పెద్దకాలువల నిర్మాణానికి ముందే పంటకాలువల త్రవ్వడమైనదని యీ సంఘం పేర్కొన్నది పంట కాలువలూ యిరువైపుల పిల్లకాలువలూ జారే తెలియకు డా పోయి దని పెద్ద కాలువల నిర్మాణానికి ముందు గానే వీటిని త్రవ్వడంవల్ల గాక ముఖ్యంగా ఆ ప్రాంతం పల్లపుగడ్డ ప్రాంతం కానడం వల్లనే అలా జరిగిందని యీ సంఘం భావించింది.

సేద్యపు నీటి సౌకర్యాలు

తమ పొలాలకు నీటిని అందించే పంటలోదెలమ తత్వవాదానికి కూడా రేకులకు ఆర్థిక సహాయం యివ్వాలనిసంఘం పట్టుపట్టించింది భూమి చదునుచేసి వ్యవసాయం క్రిందకు తీసుకొని వచ్చేందుకు భూమి సిద్ధం చెయ్యడానికి వ్యవసాయ దారులకు అవసరమయ్యే ఆర్థిక సహాయంతో పాటు ఈ సహాయం కూడా చెయ్యవలసి ఉన్నది ఈ ప్రాజెక్టు క్రింద భూములను చదును చెయ్యడానికి ఎకరానికి రు. 150 లు ఖర్చు కాగలదని అంచనా. ఇంత ఖర్చు భరించనివారు లేకుండా మరో పద్ధతి అవలంబిస్తున్నారు పొలం అంతా చదును చేసి నీరు పెట్టే బదులు అచటి పెంట పొడిగా చీలికలుగా మట్టు కట్టి నీరు పెట్టి మాగాడి పంటలు పండించడం సులువు ఈ పద్ధతి క్రమంగా అధిక ప్రచారంలోకి వచ్చింది. ఈ పద్ధతి క్రింద భూమిని వ్యవసాయ యోగ్యం చెయ్యడానికి ఎకరానికి సుమారు రు. 50ల నుంచి రు 75ల వరకు ఖర్చు అవుతుంది ఈ పద్ధతి ఎక్కువమంది అనుకరించేలా చెయ్యడానికిగాను ప్రభుత్వ ఎకరానికి నలభై రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తున్నది ఇందులో ఇరవై రూపాయలు సగరూపేణా మిగతాది ఎరువుల రూపేణా ఇస్తున్నారు.

దర్యాప్తు పూర్తి అయిన అన్ని ప్రాజెక్టుల విషయంలోనూ చివరకు వచ్చే సమస్యలను గురించి సమగ్రంగా పరిశీలించారు సరియైన ప్రాంతాలలో రైతులు నిర్లక్ష్యంగా ఎక్కువ నీరు వృథాచేసారని అందువల్లనే దిగువ ప్రాంతాల భూములకు నీరు చాలలేదని పంటలోదెలలో అనేకచోట్ల నీరు వృథాగా నిలచి ఉండడం పంటకాలువలకు అక్కడక్కడ గండ్లు పడి నీరువృథాకావడం జరిగిందనీ ఇందువల్లనే అంతిమదశలో అనేకచిక్కులు వస్తున్నాయనీ దర్యాప్తులవల్ల తెలియవచ్చింది. ఒకే స్థాయిలోనూ వివిధ స్థాయిలలోనూ పనులు నిర్వహిస్తున్న వివిధ ప్రభుత్వశాఖల కృషి సమన్వయం జరగాలనీ అయాశాఖలమధ్య మరింత పన్నిహిత సహకారం సాధించాలనీ ప్రాజెక్టు సమీక్షా సంఘం తెలియచేసింది అనేక ప్రాజెక్టులలో వివిధ రంగాలలో జరిగే కృషి సమన్వయ పరచేందుకు సంఘాలు ఇప్పటికే ఏర్పాటుఅయ్యాయి అయితే సాధారణంగా పశ్చాలలో అన్ని భూములకు సమానంగా నీరు సరఫరా చేయడంలోనూ వ్యవసాయదారులకు సహాయంలో చాలినమేరకు ఋణ సహాయం చెయ్యడంలోనూ ఎదురవుతున్న సమస్యలు సాధిచరలని ఉంటుంది.

పంటలు పండించే పద్ధతులలో ప్రాజెక్టు అధికారులు నిర్ణయించినవాటికి వ్యవసాయదారులు అనుసరించేవాటికి మధ్య అత్యధిక వ్యత్యాసాలు ఉండడం చేత నీటి పారుదల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవడం జరగలేదనీ కర్నూలులో ప్రాజెక్టు అధికారులు సూచించిన దానికి భిన్నంగా సంవత్సరం పొడుగునా పంటలు పండించారనీ. వీరిలో చాలామంది రైతుల్లో అనుమతి లేకుండానే ఇలా మూడుపంటలు పండించడం జరిగిందనీ సమీక్షా సంఘం తెలియచేసింది. కర్నూలు, రాయచూరు జిల్లాలలో పొలాలకు తగు మాత్రంగా నీరు పెట్టడం మూలంగా అనేకచోట్ల ఉప్పు మేట వేయడం జరిగింది. ఈ పద్ధతిక్రింద సరఫరా అయ్యే నీరు చాలా తక్కువ కనుక ఈ పొలాలలో రసాయన ఎరువులు వాడడానికి వీలుండదు. పచ్చి ఎరువులు కూడా ఇక్కడ సమృద్ధిగా లభ్యం కావడంలేదు. ఈ జిల్లాలలో రైతులకు తమ భూములలో ఒకసారి మాగాడి పంట దానితర్వాత మెట్టపంటవెయ్యడం తెలియదు. శాస్త్రీయమైన ఆధునిక వ్యవసాయ పద్ధతులు వీరికి తెలియవు వ్యవసాయమంటే కేవలం వరి లేదా చెరుకు పండించడమనే ఇక్కడి రైతులలో ఎక్కువమంది అభిప్రాయం ఇక్కడ నీటి పారుదల సౌకర్యాలను శీఘ్రంగావిని యోగించుకోలేక పోవడానికి కారణం పంటలోదెల త్రవ్వకం సకాలంలో పూర్తికాక పోవడమే ఇంతేకాకు డా ప్రారంభదశలలో ఈ పంటకాలువల ద్వారానీరు సరఫరా చెయ్యడంలో అనేక చిక్కులు ఎదుర్కొవలసి వచ్చింది పూర్తి పంటే వల్ల రేగడి భూములలో త్రవ్విన ఈ కాలువలుకొద్ది కాలానికే పూడిపోవటం గట్టు విరిగిపోవడం జరిగినవనీ కాకుండాపొయ్యాయి కొన్నిచోట్ల తెలివిగా గడ్డువడినీరు వృథా అయింది ఎక్కువ భూములు ఉన్న రైతులు పోలాలపై సొమ్ము ఎక్కువ మదుపు పెట్టడానికి ముందుకొచ్చారు. మాగాడి పంట పండించేందుకు వీలుగా భూమిని చదునుచేసి సిద్ధం చెయ్యడానికి ఎకరానికి దాదాపు రు. 250 లు పెట్టి పంటలు పండించేందుకు వీలుగా భూములు సిద్ధం చెయ్యడానికి ఎకరానికి రు. 80 ల నుంచి రు 105 ల వరకు అవసరం. కాని ప్రభుత్వం ఇలా అవసరమైన డాబాట్లో వగం మాత్రమే ఇవ్వడం జరుగుతున్నది

ఈ ప్రాంతంలో జనసాంద్రత కూడా చాలా తక్కువ. కూలీలు చాలినంతమంది దొరకకపోవడం సహకార సంఘాలు ఇక్కడ ఎక్కువగా ఏర్పాటు కాలేదు. ఉన్న సహకార సంఘాలను చివరకూడా రైతులు సభ్యత్వం స్వీకరించడం లేదు. సహకారసంఘాలనుంచి ఋణాలు సంపాదించి మంచి పంటలు పండించడానికి బదులు ఎరువులు వెయ్యకుండా నీరు పెట్టకుండా ఖర్చు ఎక్కువలేకుండా తొన్నలు రాగులు పండించి సంతృప్తి పడతారు ఇక్కడి రైతులు. అన్నీ తీర్చేస్తామనుకు తకపోవడంవల్ల ఇక్కడి రైతుకు అన్నపుట్టదు.

వరి గోధుమ పంటలు వెయ్యడానికి పోత్సాహం కల్పిస్తూ తదనుగుణంగానే నీటి శిస్తులు విధించడం జరిగిందనీ. అన్నిప్రాజెక్టుల విషయంలోనూ అభివృద్ధి పన్నువిధించి వసూలు చెయ్యాలని సిద్ధాంతరీత్యా ఆమోదించడం జరిగినా ఒక్క తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో మాత్రమే ఈ పన్ను విధించడం జరిగిందనీ అయితే ఇక్కడ కూడా ఈ శిస్తు వసూళ్ళు ఖచ్చితంగా జరపడంలేదనీ సమీక్షాసంఘం తెలియచేసింది ఈ ప్రాజెక్టుకు అయిన ఖర్చుకు తగినట్టుగా అధికప్రయోజనాలు సాధించడానికి శీఘ్ర కృషి జరగవలసి ఉన్నదని కూడా ఈ సంఘం తెలియచేసింది.

బాల్ బేరింగ్‌లలో లోపాలు కనిపెట్టే పావురాలు

మాస్కో, ఏప్రిల్ 12

(నోవోస్తి) జపిక్ట్టు కథనాలు (దేవతా కథనాలు) ఒక యదార్థం బాల్ బేరింగులను తయారు చేసే ఒక కర్మాగారంలో బాల్‌లో వుండే లోపాలను కనిపెట్టే ఇన్‌స్పెక్టరుగా పావురాలు తర్ఫీదు చేయబడ్డాయి ఆ పనిలో అవి ఎంతో సమర్థమైన హోయివరులుగా వున్నాయి.

అది మాస్కోలోని ఒక ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలో జరిగింది ఆ ఫ్యాక్టరీలోని పనివారుగా వున్న ఎ. బెలోవ్ ఎస్. లాస్కిన్ ఎ. సంజలియేవ్ అనేవారు ఈ టోలో చూచిన దానిని బాగా జ్ఞాపకం పెట్టుకోవడంలోనూ వివిధ ఆకారాలు గల వస్తువులను గుర్తించి వెదుకు చేయడంలోనూ పావురాలకున్న అద్భుతమైన శక్తిని ఇంజనీరింగు పరిశ్రమకు ఉపయోగించుకోవచ్చునని నిర్ణయించారు

అయితే బాల్ బేరింగ్‌లలో ఉపయోగించే గుళ్ళను గుర్తించేటట్లు చేయడంలో పావురాలకు కొంచెము కష్టం అయింది ఆ గుళ్ళను పరిశీలించేటట్లు శిక్షణనివ్వవలసి వచ్చింది ఆ గుళ్ళలో మన కంటికి కనబడకుండా వుండే అతి సన్నని పగుళ్ళను కూడా పావురాలు పట్టివేస్తాయి

ఆ తేగాక వాటి గుళ్ళవద్ద కొన్ని ప్రత్యేక పిక్కెలలో యీ బాల్ బేరింగ్ గుళ్ళు పోకుండా కాపాడారు అని వాటిని బాగా చూసి నైపుణ్యాలను గుర్తుపెట్టుకోవేని.

మరొక ముఖ్యమైన అనుకూలతాయకమైన సంగతి ఏమంటే లోపం వున్న గుళ్ళను పరివేయడంలో పావురాలు మనల్ని మోసం చేయవు

వాటికి శిక్షణ యివ్వడానికి మూడు బాగాలు పట్టింది ఒక్కొక్క పావురం గంటకు 8-4 వేల బాల్ బేరింగ్‌లను పరీక్షించగలదు.

యేడాకులపల్లిలో దుర్గాదేవి ఉత్సవాలు

జహీరాబాద్, ఏప్రిల్ 12

జహీ

వాణిజ్యభూమి

గుజరాత్‌నుండి వేరుసెనగనూనె సరఫరాకై కేంద్రానికి మహారాష్ట్ర విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

మహారాష్ట్రకు వేరుసెనగనూనెను సరఫరా చేయవలసిందిగా గుజరాత్ ప్రభుత్వాన్ని ఒప్పించవలసిందని మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

మహారాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎమ్.డి. తుంబల్లివార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సివిల్ సప్లయీస్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి.కె. ఖటావ్ నేడు ఈ విషయాన్ని వెల్లడి చేశారు. గుజరాత్‌నుండి వేరుసెనగ వేరుసెనగనూనెల కొలకుమహారాష్ట్ర ఎక్కువగా ఆధారపడి ఉన్నదని ఆయన తెలిపారు

ఇదివరకూ మహారాష్ట్ర ప్రభుత్వం వీటి సరఫరాకు విలువలిగించవలసిందిగా నేరుగా గుజరాత్ ప్రభుత్వాన్ని కోరినప్పటికి ఇంతవరకు సమాధానము రాలేదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ మతి ప్రతిభా పాటిల్ అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ మహారాష్ట్రలో వేరుసెనగ వంటకు భారీఎత్తునవి డించడానికి వ్యవసాయదార్లకు అనేక సహాయ సదుపాయాలను ప్రభుత్వం ఇవ్వ చూపిందని మరొక శ్రీ ఖటావ్ వెల్లడించారు.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి ఏప్రిల్ 12

కాటా మిల్స్ షేర్ల వాటాలలో దినిడెండ్లు తక్కువగా ఉండవచ్చనే వదంతులు ఆధారంగా కాటా మిల్స్ స్వదేశీ మిల్స్ వాటాల ధరలు తగ్గు స్థాయిలో ఉన్నాయి ఇండియన్ కాపర్స్ వాటాల ధరలో పెరుగుదల ధోరణితోనాగడంతో అల్యూమినియాన్ కాపర్ ప్రీమియర్ ఆటోమొబైల్స్ వాటాలకు మద్దతు లభించడం వేటి వ్యాపారంలో విశేషాలు. మొత్తంమీద వేటి ముగింపు ధరలు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి.

స్టీల్స్:- కాటా అర్డినరి వాటాలధర 147-50కి తగ్గగా ఇండియన్ ఐరన్స్ వాటాలధర 26-65కి పెరిగింది.

షుగర్ స్టయిల్స్: కాటామిల్స్ 4-00 తగ్గి 89-00వద్ద స్వదేశీమిల్స్ 7-00తగ్గి 191-00, సెంచరిమిల్స్ 2-00 తగ్గి 288-00, కోహినూర్ మిల్స్ 1-50తగ్గి 288-50 వద్ద, స్టాండర్డ్ 1-00తగ్గి 428-00వద్ద ముగిసాయి. బొంబాయి డైయింగ్ 57-80కి పెరిగింది ఇండియా యునైటెడ్ అర్టానరి 6-48కి తగ్గింది.

మిశ్రమలాభాలు:- ప్రీమియర్ ఆటో 25-50 పెరిగి 91-00 వద్ద ముగియగా ఇండియన్ కాపర్ 8-40కి పెరిగింది తేజాపూర్ సుగర్స్ 1-50 పెరిగి 188-00 వద్ద ముగియగా హిందుస్తాన్ మోటార్స్ 17-40కి, కాటాకెమికల్స్ 22-30కి పెరగగా వోల్టాస్ 1-50 పెరిగి 214-50 వద్ద, కాటాఇంజనీరింగ్ 1-00 పెరిగి 231-50 వద్ద ముగిసాయి

బొంబాయి ఐర్న్ 47-2కు తగ్గగా నేషనల్ రేయాన్స్ 1-00తగ్గి 431-50 వద్ద ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 1-00 తగ్గి 282-00వద్ద ముగిసాయి. సిడియా స్టీమ్ 13 2కి గ్వాలియర్ రేయాన్స్ 46-90కి అపోలోయేటెడ్ సిమెంట్ 144 00కు తగ్గాయి.

సెక్యూరిటీలు:- కేంద్ర కాతా. (1986) 54-25కు పెరగగా 4 శాతం (1981) 85-25కి తగ్గింది.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు ఏప్రిల్ 12

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో షెక్ స్టయిల్స్ జాబితాలోని సిరినిల్కు వాటాలధర క్రిందటి ముగింపు ధర కంటె 1-12 ఎక్కువగా ప్రారంభమై క్రమేణా మరో 7 పైసలు పెరిగి చివరకు 6-19 వద్ద ముగిసింది

సిర్పూర్ పేపర్స్ వాటాల ధర 1-38కి తగ్గగా ఇండస్ట్రీస్ వాటాల ధర 95 పైసలు పెరిగాయి

ముగింపు ధరలు (ఏప్రిల్ 12)

ముగింపు ధరలు (ఏప్రిల్ 11)

అర్డినరి వాటాల జాబితా:-

షెక్ స్టయిల్స్ అజమ్‌జాహి 81-50 డి. వి. ఆర్, 72-50, ఎం. ఎస్. కె. 1-37, సిరినిల్క్ 6-19, ఉస్మాన్ షాహి 81-50 మార్కులక్ష్మి 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00 షెక్ గన్ షెక్ స్టయిల్స్ 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 10-00, విజయా స్పిన్నింగ్ 7-50, ఆంధ్రా కాటన్ 75-00.

పేపర్స్: సిర్పూర్ పేపర్స్ 11-88. సుగర్స్:-నిజామ్‌సుగర్ 53-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ 15-00 కెమికల్ పెస్టిసైడ్స్ 6-75. ఐయోకెమికల్ అండ్ సెంథెటిక్స్ 4-40 హిందుస్తాన్ పోలిమర్స్ 100-00 హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది 50-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40 వజీర్ సుల్తాన్ 80-85 తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-45, హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ 5-75, ఆస్బెస్టాస్ సిమెంట్స్ 36-00, పోటరీస్ 12-00 వస్త్రం సిమెంట్స్ 87-00ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ 100-00, ఇండియన్ టెలిఫోన్ కొంతభాగం చెల్లించినది. 50-00 ఆటోఫిన్ లిమిటెడ్ 45-00

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్ 10-00, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 12-00, హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కొంతభాగం చెల్లించినది 7-50, మోటెడ్స్ ఇండియా 10-00; ఆంధ్రా ఫౌండ్రి 10-00.

సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4శాతం (1976) 88-00 4 1/2 శాతం (1974) 88-00 4 1/4 శాతం (1970) 88-00, 4 శాతం (1967) 94-00 (1968) 94-00 (1969) 92-00. (1971) 86-00 5 1/4శాతం (1977) 98 00

హైదరాబాద్ సెటు రుణాలు:- 4 శాతం 1967 97-00 (1968) 97-00.

రాష్ట్రవిద్యుచ్ఛక్తి బాండ్లు:- 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1974) 94-00 5 శాతం (1976) 98-00

డిబెంచర్లు:-తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్‌వాటాల జాబితా:-నిజామ్ సుగర్ 5 శాతం 18-75 సిర్ సిల్క్ 6శాత 125-00 సిర్పూర్ పేపర్ 6శాతం 76-52 వజీర్ సుల్తాన్ 7శాతం 87.00 వస్త్రంసిమెంట్స్ 9.8 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.8 శాతం 10-00 విజయ స్పిన్నింగ్ 9.5 శాతం 50-00 ఆంధ్రాకాటన్ మిల్స్ 9 5శాతం 50-00.

రైల్వేలు:- ఎస్ ఎస్. రైల్వే శాతం 210-00, ఎస్.ఎస్ రైల్వే శాతం 230-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి ఏప్రిల్ 12

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్ వ్యాపారం ప్రారంభ లో ఉన్న పెరుగుదల నిలబడలేదు. మొత్తంమీద కేవలం వ్యాపారం జరిగింది.

ఐ.సి.సి. విదర్భ ఎమ్ పి. వీర్ వార్ (మే) ప్రారంభ ధర 888-75 కరిష్టధర (884-00) కనిష్టధర 880-50 ముగింపు ధర 880-75.

(ఆగస్టు) ముగింపుధర (894.00.

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 12

గత రెండురోజులుగా పెరుగుదల దోరణిలో సాగిన మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో నేడు వాటాల ధరలు తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికి కొన్ని ప్రముఖ కంపెనీల వాటాలలోని పెరుగుదల ధృవపడగా మరికొన్ని కంపెనీల వాటాల ధరలు తగ్గుదల చూపాయి.

సుగర్స్‌లో దక్కన్ సుగర్స్ వాటాల ధర 1-25 తగ్గింది.

ప్లాంటింగ్స్‌లో కొచ్చిన్ మలబార్స్ వాటర్‌లాని వ్యాలీ పెరియకరమలై వాటాలలో క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే లేదాలు జరగగా కిన్వాలిడేటెడ్ కాఫీ వాటాలధర 1-18 పెరిగింది.

సెక్ స్టయిల్స్: రేయాన్స్ కంపెనీల వాటాలు నిర్జీవంగా వేయబడ్డాయి.

మిశ్రమ జాబితాలో అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ వాటాలధర 10 శాతం తగ్గగా ఆలోక్ టెక్స్‌టైల్స్ వాటాలధర 18 పైసలు పెరిగింది.

ముగింపు ధరలు (ఏప్రిల్ 12)

వాయిదాజాబితా:-

దక్కన్ సుగర్స్ 10-00 బ్లూమౌంటెన్స్ 2-15 కొచ్చిన్ మలబార్స్ 6-70 కన్సాలిడేటెడ్ కాఫీ 32-00 ఫౌక్ 5 జానీజ్యాలీ 8-45 పెరియకరమలై 4-61 లక్ష్మి 107-00 మదుర 29-75 పాక్ ఇండియా పేపర్ బోర్డ్ 152-50 తిరువాన్కూరు రేయాన్స్ 18-50 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-60 ఆలోక్ టెక్స్‌టైల్స్ 6-48. దాల్మియా సిమెంట్స్ 13-65. ఇండియా సిమెంట్స్ 4-95. మెట్టూరు కెమికల్ 11-65

నగదు జాబితా:

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1986)98-00 అదేశాతం (1986) 99-90. మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92-75, 4 1/4 శాతం (1972) 88-25. 4 1/2 శాతం(1974) 85-90.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 140-50; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 180-00. పంజాబ్ నేషనల్ బ్యాంకు 24-75.

చక్కెరమిల్లులు:- ఆంధ్రా 10-70 కావేరి 184-00; ఇ. ఐ. డి. 34-25 కె. సి. పి. 19-80. మైసూర్ 11-75.

రబ్బర్ తోటలు:- కె లాస్ 4-90. మలంకర 18-12 రాజగిరి 27-25. వైకుండం 82-60.

టీ:- దేవపోల 28-10, ప్రైలెబూరియా 12-90. హైఆర్డ్ 16-50 హాన్‌సుభి 24-75. సిరీ మేడ్ 25-00 పార్క్‌సైడ్ 28-72, యునైటెడ్ నీలగిరి 20-30

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 22-25 రాజేంద్ర 11-75.

షెక్ స్టయిల్స్:- కెంగుళూరు పులెస్ 216-50బిరిగోహోమ్స్ 212-00 కోయంబత్తూరుకాటన్ 145-00 కోయంబత్తూరు పయోనీర్ 175-00.లక్ష్మి 172-00 మెట్టూరు 174-50, ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 77-25 వానత 185-50 వెంకటేశ 184-00

సిమెంట్స్ - ఒరిస్సా 11-75.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-25 తిరువాన్కూరు కెమికల్స్ 18-10.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 168-00.

మిశ్రమ జాబితా:- బిన్ని 250-00 కార్బొరండమ్ 165-20. మద్రాస్ రబ్బర్ 8-12 ప్యాకింగ్ బాక్స్ 282-85 ట్యాబీ ఇండియా 104-40 షెక్ టూల్స్ 96-00 యునైటెడ్ బ్రెవరీస్ 22-50, వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 165-00.

యూనిట్ రేటు

బొంబాయి ఏప్రిల్ 12

రేపటినోటిఫైడ్ (12వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు: అమ్మకపు ధర 10-45 తిరిగి కొనుగోలు ధర 10-00.

నూనెగింజల మార్కెట్

హైదరాబాదు ఏప్రిల్ 12

రెడీధరలు:- ఆముదాలు 124-00. ఆముదం 27-25, వేరుసెనగ 158-00 వేరుసెనగనూనె 39-00 వేరుసెనగ కేకు 41-50

నగరమార్కెట్

కె. జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

మంగళవారం 12-4-1966

వమపు	120-00	124-00
కందులు	84-00	90-00
ఎర్రకందులు చిన్న	76-00	81-50
పెసలు	93-00	97-00
మినుములు	83-00	85-00
శనగలు	115-00	116 00
ఉలవలు	64-00	67-00
తెలకలు	66-00	67-00
బెల్లం	42-00	50-00
మిర్చి	800-00	840 00
చింతపండు	120-00	180-00
ఉల్లిగడ్డ	18-00	21-00
గోధుమలు	120-00	134-00
ఎర్రగోధుమలు	110-00	120-00
మక్క గోధుమలు	118-00	122-00
కుసుమలు	106-00	110-00
నువ్వులు	190-00	205.00
ఇలాతిపలకులు	160-00	168-00
పిప్పరి	200-00	208-00
అముదాలు	119-00	121-00
ప్రత్తిగింజలు	72-00	76-00
పెద్దకందిపప్పు	112-00	116-00
చిన్నకందిపప్పు	100-00	104-00
మినప పప్పు	106-00	108-00
పెసరపప్పు	124-00	128-00
సిరిసెనగపప్పు	100-00	105-00
ధనియాలు	345-00	365-00
ఇలాతికాయ	120-00	128-00
నూనె(10కిలోలు)	88-75	89-00

బొంబాయి మార్కెట్

మంగళవారం 12-4-1966

పండి రెడి	87[illegible]-00	
లవంగాలు	440-00	
పుదీన	84-00	
పొడరపం	8100	
కర్పూరం	26-50	
మిరియాలు	206-00	
కొబ్బరి నూనె	47-50	

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	90-50
నిజాం	92-00
కోరమాండల్ రెడి	95 50
అవిశె చిన్నవి	71-00
అవిశె పెద్దవి రెడి	78-00
అవిశెనూనె రెడి	82 75
ఆముదాలు మద్రాసు	69 00
ఆముదాలు పెద్దవి	68 00
వేరుసెనగ నూనె	39 50
ఆముదం (మొదటి)	28-75
ఆముదం (రెండవ)	28-50

అశోక్ మెహతా నాస్థో సందర్శించే సూచన

న్యూఢిల్లి ఏప్రిల్ 12 యు ఎన్ ఐ

ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా త్వరలోనే సోవియట్ సహకారాన్ని గురించి చర్చించడానికి గాను మాస్కో వెడతారు ఐతే ఆయన పర్యటనకు తేదీ నిర్ణయం కాలేదు.

పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడంలో జాప్యం

లోక్‌సభలో సుబ్రహ్మణ్యం అసంతృప్తి

న్యూఢిల్లి ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

ఆహారధాన్యాలకు బదిలీ అవసరం గల పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడానికి చట్టబద్ధమైన శీఘ్రగతి చర్యలు తీసుకోవడం లేదని ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభ ప్రశ్నోత్తర కాలంలో చెప్పారు

ఈ చర్యలు తీసుకోవలసిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని సూతన ఇబ్బందులు ఉన్నాయని కూడా ఆయన అన్నారు

ఈ పట్టణాలలోను నగరాలలోను చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని నిర్బంధించడం సూత్రమేగాక ప్రతిపత్తిచేయడం తలా గ్రామప్రాంతాలలోను పట్టణప్రాంతాలలోను 120 000 చౌక డిపోలను నిర్వహిస్తూ దేని ఆహారధాన్యాలను కొనుగోలు చేయవచ్చును

ఆహారోత్పత్తిని సాధ్యమైనంత వేగంగా అభివృద్ధి చేయడానికి భారత దేశ అమెరికాకు వాగ్దానం చేసిందాయని శ్రీ హేంకారువా అడిగారు పనిచేస్తే ప్రభుత్వానికి వాగ్దానంచేయలేదని ఇది మనకైమన నిర్ణయించుకొనిన పాలసీయని శ్రీ సుబ్రహ్మణ్యం జవాబు చెప్పారు.

తరుగు రాష్ట్రాలు తమకుగల కొరతను కొంతవరకు తీర్చుకొనే స్వభావాన్ని మిగులు రాష్ట్రాలు సరుకులను నిల్వచేసుకొనే అలవాట్లని అరికట్టడానికి ప్రభుత్వమేమి చేయదలచిందని శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రశ్నించారు. ఆహారధాన్యాల కొరతకారణంగా ఉత్పన్నమయ్యే దురదృష్టకరమైన వాతావరణమిదియని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. రాష్ట్రాలు మాత్రమేగాక వినియోగదారులుకూడా తవవద్ద సరుకులను నిలవచేస్తున్నారు. సరుకు మిగులును తరుగుదలను అందరు సమానంగా పంచుకోవడానికి ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో అన్ని రాష్ట్రాలు అంగీకరించినవి.

రాష్ట్రప్రభుత్వాలు సహకారాలకు వైఖరి దృష్ట్యా ప్రభుత్వ ఆహారవిభాగం విఫలమైనదాయని శ్రీ ఎస్. ఎస్. ద్వివేది అడిగారు.

కొరత కాలంలో రాష్ట్రాలకు సాంత ఇబ్బందులు ఉన్నాయని పేర్కొంటూ శ్రీ సుబ్రహ్మణ్యం పరిస్థితిని వివరించారు కాని ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ సమస్యపై అందరు ఒక ఒప్పందానికి వచ్చారు. సంపూర్ణంగా సహకరించడానికి రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించాయని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రత్యేకంగా ధరల కంట్రోలు ఆహారధాన్యాల పంపిణీ సందర్భంలో ప్రభుత్వ విధానం ఎంతవరకు పటిష్ఠంగా ఉన్నదని శ్రీమతి సావిత్రినిగమ్ అడిగిన ప్రశ్నకు గ్రామీణ పట్టణప్రాంతాలలో సరఫరా చేసిన ధాన్యాలు ప్రమాణం వాటి ధరల దృష్ట్యాను 1968లో ధరల నియంత్రణ పటిష్ఠంగా అమలు జరిగేటట్టు చర్యలు తీసుకుంటామని శ్రీ సుబ్రహ్మణ్యం జవాబు చెప్పారు.

మోసంచేసిన నేరానికి శిక్ష

న్యూఢిల్లి ఏప్రిల్ 12

కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే దురాశతో మనీఆర్డర్ ఎకౌంటు పేయి స్తుంది కేంద్ర పేరుమోసిన సంస్థ దర్యాప్తు చేసిన రెండు కేసులలో పోస్టల్ సెక్యూరిటీల దొంగతనం జరగటపడింది

ఒకకేసులో రాజస్థాన్ పోలీసు సంబంధించిన యిదరు సీఐడి పోలీసులు ఒక రైల్వేఉద్యోగి సహకారం విషయాలను చూచి మాజీ ప్రధాన కార్యదర్శి వాకుడు కుట్రపన్నారు దేశ విదేశీ పోస్టల్ ఆర్డర్లను షేరర్ చెక్కులను దొంగిలించి మోసంచేసి బాటతో బ్యాంకులనుంచీ, పోస్టాఫీసులనుంచి డబ్బు తీసుకున్నారు పోస్టల్ ఆర్డర్లమీద చెక్కులమీద డబ్బు చెల్లించవలసినవారి పేరును తెలిపివేసి దొంగ పేర్లు బాగారు రాజస్థాన్‌లో జైపూర్ అజ్మీరు కనన్ గంజ్ పోస్టాఫీసులనుంచీ. బ్యాంకులనుంచీ డబ్బుతీసుకున్నారు.

రెండో కేసులో బోర్‌పూర్ పోస్టాఫీసులోని రిజిస్ట్రేషన్ గుమాస్తా రిజిస్ట్రేషను విభాగపు అధికారితో లాలూచీ పడి. 2500 రూపాయలున్న ఇన్‌స్యూర్డ్ కవరుస్వాహాచేశాడు రిజిస్టరులో తప్పుడు లెక్కలు వ్రాశాడు: దొంగిలించిన ఇంటిమేపను రవీందూ. మొదలైనవాటిని తగులబెట్టాడు.

నేరస్తులకు వాలుగు వెలలనుంచి ఏడాదివరకు శిక్ష మొత్తం 600రూపాయలకు పైగా అల్నావా విధించబడి ప్రత్యేక పోలీసు సంస్థ ఈ కేసులు దర్యాప్తు చేసింది.

రైలును ఆపిన గ్రామాల వారికి నీటి సరఫరాకు రైల్వేఅధికార్ల ఏర్పాట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఎప్రిల్ 12

నీళ్ళకోసం మొన్న గుంతకల్ వెళ్ళే రైలును ఆపిన కర్నూలు జిల్లాలోని గ్రామాలవారికి దడిణ రైల్వే అధికారులు నీటిసరఫరా చేస్తున్నట్టు నేడు ఇక్కడకు సమాచారం అందినది.

కర్నూలు జిల్లాలోని ఆ రెండు గ్రామాలవారు మొన్న గుంతకల్ వెళ్లే రైలును నీటికోసం ఆపివేసిన విషయం పాఠకులకు విదితమే.

రెవెన్యూ అధికారులు కూడా ట్రక్కుల ద్వారా ఆ గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నారు.

విశాఖ, గోల్కొండలో కేంద్ర పాఠశాలలు

న్యూఢిల్లి ఏప్రిల్ 12

రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణశాఖ అధికారుల సహకారంతో కేంద్ర ప్రభుత్వ త్రివిధప్రదేశాలలో మరో10 కేంద్ర పాఠశాలలను నెలకొల్పి వీటితోకలిసి దేశంలోని యిటి పాఠశాలల సంఖ్య 98కు పెరిగింది.

వీటిలో నాలుగు పాఠశాలలు యిదివరకే పనిచేస్తున్నాయి తక్కిన ఆరు పాఠశాలలూ యీ క్రింది కేంద్రాలలో వచ్చే జూన్ నుండి పని ప్రారంభిస్తాయి.

సౌకర్యాల కేంద్ర విశాఖపట్నం, దక్షిణ మండలం వైమానిక దళం ప్రధాన కార్యస్థానం పూనా నౌకా దళ కేంద్రం గోల్కొండ భారీ కవాతుల ఫ్యాక్టరీ అవడి ఆయుధ కార్యాగారం అజల్ పూరు వైమానికదళ కేంద్రం అజల్ పూర్.

1967లో మరో 9 ప్రదేశాలలో కేంద్ర పాఠశాలలను నెలకొల్పే విషయం యోచనలో ఉన్నది

కృష్ణాజిల్లా సమష్టి వ్యవసాయ సహకార సంఘాల మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

మచిలీపట్నం, ఏప్రిల్ 12

మచిలీపట్నం పర్కిల్ వీధిలో సహకార సంఘముల సమష్టి వ్యవసాయ సంఘముల సంఘం శ్రీ అళ్ళ బాలకోటయ్య అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగింది.

ఈ సమావేశంలో దివి సీమ ఫీల్డు లేబర్ సొసైటీ సంఘ అధ్యక్షుడు శ్రీ మట్టా హనుమంతరావు సమష్టి వ్యవసాయ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి జిల్లా మహాసభను ఏర్పాటు చేయవలసిన అగత్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు

మహాసభను ఏర్పాటు చేసే సందర్భంలో శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు.

ఫీల్డు వర్కర్ కో-ఆపరేటివ్ సొసైటీలను సమష్టి వ్యవసాయ సంఘాలుగా మార్చు చేయాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు

255 మంది అధ్యాపకులకుయు.జి.సి. స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లి, ఏప్రిల్ 12

విశ్వవిద్యాలయాలు ఇతర కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు వెల్డ్రానిక్ సాంకేతిక ఇంజనీరింగ్ రంగాలలో పరిశోధనలు చేసి ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేందుకు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నది దీనికి సంబంధించిన పథకం క్రింద 1966-67లో ఆర్థిక సహాయం నిమిత్తం మొదటిఅట్టుకు 255 మంది ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు వీరికి ఆర్థిక సహాయం నిమిత్తం 2 28 800 రూపాయల గ్రాంటు మంజూరు చేశారు.

రోడామిస్త్రీ సలహాపై రేషన్ దుకాణాల మూసివేత వాయిదా

[ఆంధ్రభూమి ప్రతినిధి]

సికిందరాబాద్, ఏప్రిల్ 12

సికిందరాబాద్, కంటోన్మెంట్ ప్రాంతాలలో ఉన్న రేషన్ దుకాణాలను వచ్చే బుధవారంనాడు మూసివేయాలన్న నిర్ణయాన్ని దుకాణదార్లు వాయిదా వేసారు.

సికిందరాబాద్ రేషన్ దుకాణదార్ల సంఘం అధ్యక్షులు శ్రీమతి రోడామిస్త్రీ సలహాపై దుకాణదార్లు తమ నిర్ణయాన్ని వాయిదా వేశారు.

నేడు మధ్యాహ్నం ఇక్కడ రేషన్ దుకాణదార్ల సంఘం ప్రతినిధులు, ప్రభుత్వాధికార్ల సంయుక్త సమావేశం జరిగినది. సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ జె.పి యల్ గ్విన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రేషనింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ గులామ్‌దస్తగీర్ ఖురేషి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రామదేవరావు, ఆహార ధాన్యాల వార్తాపత్రికల రేషన్ ప్రాంతీయ మేనేజర్ శ్రీ పటరాజన్ రేషనింగ్ శాఖ ప్రధానాధికారి శ్రీ అయ్యాచారి రెడ్డి జిల్లా సప్లయ్ అధికారి శ్రీ ఎలగిలి నివాస్ రేషన్ దుకాణాల సంఘం కార్యాచరణ సంఘం నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

రేషన్ దుకాణాల యజమానులు ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలను గురించి ఈ సమావేశంలో చర్చించారు.

బియ్యం, గోధుమలు, గోధుమ పిండి రవ్వపై విధించిన అదనపు అమ్మకం పన్ను సమాలను వెంటనే అపివేయాలని ఇంత వరకు వసూలు చేసిన మొత్తాన్ని ఇక ముందు జరిగేలా చేయాలని నిర్ణయించారు.

ఈనెల మొదటి తేదీ నుండి అమలులోకి వచ్చిన అమ్మకం పన్ను పలితంగా గోధుమల చిల్లర అమ్మకంధర కిలోకు 54 పైసలనుండి 55 పైసలకు పెంచాలని కంటోన్మెంట్ ప్రాంతంలో 57 పైసలకు పెంచాలని చక్కెర కిలోకు 1 రూపాయి 36 పైసల నుండి 1 రూపాయి 38 పైసలకు పెంచాలని కంటోన్మెంట్ ప్రాంతంలో 1-38 పైసలకు పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

గోధుమలు ఉచితంగా పరఫరా చేయాలన్న కోర్కెగురించి ఏ నిర్ణయం గైకొనలేదు.

కమిషన్ గురించి గోధుమల ఉచిత పరఫరా గురించి చర్చించి నిర్ణయం గైకొనడానికై త్వరలో మరొక సమావేశం ఏర్పాటు చేస్తామని, ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ ఆహారశాఖ మంత్రి పాల్గొంటారని శ్రీ జె.పి.యల్. గ్విన్ రేషన్ దుకాణదార్లకు హామీ ఇచ్చారు.

ఆ తరువాత రాత్రి 9 గంటలకు ఇక్కడ గ్రేయిన్ బజార్ నత్రంలో సికిందరాబాద్ రేషన్ దుకాణదార్ల సంఘం అత్యవసర సమావేశం జరిగినది

బుధవారంనాడు దుకాణాలు మూసివేయాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసి ప్రభుత్వ నిర్ణయం కోసం ఈనెల 10వ తేదీవరకు వేచియుండాలన్న శ్రీమతి రోడామిస్త్రీ అభ్యర్థనను ఈ సమావేశం ఆమోదించినది

రేషన్ షాప్ దుకాణాల యజమానులనుండి ప్రిమ్సెస్‌కాకి అమ్మకం పన్ను వసూలు చేయబోమనికూడా సివిల్ సప్లయిస్ కమిషనర్ హామీ ఇచ్చారు

అమ్మకం పన్ను పెంచినందువల్ల గోధుమపిండి రవ్వ వర పెంచాలని దుకాణదార్లు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో దుకాణదార్ల కోర్కెను అంగీకరించామని సివిల్ సప్లయిస్ కమిషనర్ చెప్పారు.

ముతక బియ్యానికి క్వింటాల్‌కు 2 రూపాయల 66 పైసలు, సన్న బియ్యానికి క్వింటాల్‌కు 2 రూపాయల 89 పైసలచొప్పున వస్తున్నది కాబట్టి రేషన్ దుకాణదార్ల లాభం పెంచాలని వారు చాలా కాలంగా కోరుతున్నారు

అమ్మకంపన్ను వసూలు ఆపివేయడం వల్ల ఇప్పుడు రేషన్ దుకాణదార్ల లాభం పెరిగినదని రేషనింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ దస్తగీర్ ఖురేషి అన్నారు.

గోధుమలను ఉచితంగా పరఫరా చేయాలన్న రేషన్ దుకాణదార్ల కోర్కెను ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ ఖురేషి చెప్పారు.

రేషన్ దుకాణదార్ల సమస్యను పరిశీలించడానికి రేషనింగ్ అధికారులు ఆహారధాన్యాల వార్తాపత్రిక అధికారులు, రేషన్ దుకాణదార్ల సంఘం ప్రతినిధుల సమావేశం ఒకటి ఏర్పాటు చేయాలని నగర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ సూచించారు.

కోర్కెల పూరణలకోసం గైకొనవలసిన చర్యలు కార్యక్రమ వివరాలు చర్చించడానికై రేషన్ దుకాణదార్ల సంఘం సమావేశం రేపు జరుగుతుందని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ రామారావు డోకె చెప్పారు

రేషన్ దుకాణదార్లకు కనీస వరి శాతమైనా లాభం ఇవ్వాలని శ్రీ రామారావుడోకె, శ్రీ ఎర్రం సత్యనారాయణ అన్నారు.

ఈవిధంగా 6 శాతం లాభం ఇవ్వలేని పక్షంలో క్వింటాల్‌కు 2 రూపాయల 50 పైసల లాభమయినా ఇవ్వాలని శ్రీ రామారావు డోకె సూచించారు.

ధరలు నిర్ణయించే సమయంలో, దుకాణాల స్థాపన నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం ఎందుకు దృష్టిలో పెట్టుకోవడం లేదో తెలియడంలేదని శ్రీ డోకె అన్నారు

నిర్వహణ ఖర్చులకై ఆహారధాన్యాల వార్తాపత్రికలకు వీడున్నర శాతం కేటాయిస్తూ ఉండగా రేషన్ షాపులకు ఎందుకు ఇవ్వకూడదని శ్రీ రామారావు డోకె ప్రశ్నించారు.

ధరల నిర్ణయంలో ప్రభుత్వం పరిశీలించిన హేతుబద్ధమైన వర్తమానిని అనుసరిస్తున్నదా అని శ్రీ డోకె సందేహం వెలిబుచ్చారు.

బెంగుళూరు సంస్థల కార్మికుల సమ్మె

బెంగుళూరు ఏప్రిల్ 12 (పిటిఐ)

హిందుస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థ భారత్ ఎర్త్‌మూవర్స్ సంస్థలలో పనిచేసే 12 వేలమంది కార్మికులు లాభాలనుండి బోనసను కోరుతూ నేడు "ఒకరోజు సమ్మె" చేసారు.

గ్రీక్ టాంకర్ నౌక 'మనూయలా' డర్బన్ దిశగా పయనం

లండన్, ఏప్రిల్ 12 (రాయిటర్)

మొజాంబిక్‌లోని లారెన్కో మార్కెస్ రేవుకు వయనించి, అక్కడ చమురు డిపిపెయాల వేమోవని సిన్న ఐక్య రాజ్యసమితి వర్గాలలో కలవరం కలిగించిన గ్రీక్ నౌక మనుయలా నేటి మధ్యాహ్నంవరకు డర్బన్ రేవువైపే వయనిస్తున్నది

"మనూయలా" పేరుకు ఆదివారం బాడు బ్రిటిష్ నౌకాదళం అటకాయించిన విషయాన్ని లార్డ్ కారడన్ నిన్న సమితి కార్యదర్శి ఉథాంట్‌కు తెలియచేసారు లారెన్కో మార్కెస్ రేవుకు వెడుతున్నట్టు గ్రీక్ నౌక కెప్టెన్ బ్రిటిష్‌యుద్ధనౌక కెల్విన్ కమాండర్‌కు చెప్పినట్టు ఆయన నివేదించారు

ఈ నౌక తీసుకువచ్చిన చమురును మొజాంబిక్‌లో దింపివేసి అక్కడినుండి టక్కుల్లలో రొడీషియా చేరవేస్తారేమోనని సమితివర్గాలవారు కలవరపడ్డారు.

తమవద్ద తగినంతగా మంచినీరులేదని అందువల్ల డర్బన్‌వరకు ప్రయాణం చేయలేమని గ్రీక్ నౌక మనూయలా, స్కిప్పర్ చెప్పారు.

ఐతే యీ గ్రీక్ నౌక లారెన్కో మార్కెస్ రేవుకు 200మైళ్ళ దూరంలో ఉన్నదని డర్బన్‌దిశగానే వయనిస్తున్నదని బ్రిటిష్ రక్షణశాఖ గత రాత్రి ప్రకటించినది.

19 వేల టన్నుల కూడ్ ఆయిల్ తో నిన్న భీకారెరిసి మరొక గ్రీక్ నౌకను ఇంకాలంగరువేసి ఉంచారు ఐతే నౌకలోని క్రూడ్ ఆయిల్‌ను ఎక్కడ దిగుమతి చేసేది తెలియదు

గ్రీక్ నౌక యీ చమురును రొడీషియా కోరకే తీసుకువచ్చినదని వీరాలోని పోర్చుగీస్ నౌకాధికారులు భావిస్తున్నారు ఈచమురు రొడీషియాకు సరఫరా చేయడానికే ఇక్కడకు తీసుకువచ్చారా అని గ్రీక్ నౌకపిబ్బందిని విలేకరులు ప్రశ్నించగా "అవును, మరి ఇక్కడకు దాదుకువచ్చామనుకున్నారు" అని సమాధానంచెప్పారు.

ఐతే తోనా నౌకాశంపెనీలో ప్రధాన భాగస్వామి పి కోలాస్, చమురును వీరాలో దింపవద్దని నౌకకు ఉత్తర్వులు పంపించామని పత్రికల్లో చెప్పారు. ఐతే ఈ ఉత్తర్వులు ఇంకా నౌకకు చేరలేదని అన్నారు.

నేపాల్ అవసరాల పట్ల ప్రత్యేకశ్రద్ధ

థాపాతో చర్చలలో ప్రధాని ఇందిర హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 12

నేపాల్ మాతన ప్రణాళికలో భాగంగా వ్యవసాయం, రవాణా పారిశ్రామిక అభివృద్ధికి ఇండియాఇతోధికంగా సహాయం ఇవ్వాలని శ్రీ థాపా కోరినట్టు తెలుస్తున్నది

నేపాల్ అభివృద్ధిపట్ల ఇండియాకు ఎంతో ఆసక్తికలదని శ్రీమతి ఇందిర శ్రీ థాపాకు చెప్పారు

నేడుజరిగిన 40 నిమిషాల చర్చలలో భారత నేపాల్ ప్రధానులమధ్యచర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 పిటిఐ

ఇండియా బాలుగవ పంచవర్ష ప్రణాళికను రూపొందించేటప్పుడు భారత నేపాల్ ఆర్థిక సహకార కార్యక్రమాల అవసరాలను దృష్టిలో ఉంచుకోగలమని ప్రధాని ఇందిరాగాంధీ నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపాకు నేడు హామీనిచ్చారని తెలుస్తున్నది

శ్రీ థాపాతో శ్రీమతి గాంధీ నేటి ఉదయం ఇక్కడ తిరిగి చర్చలు జరిపినప్పుడు ఈహామీనిచ్చారు.

ముగిశాయి. గురువారంనాడుసంయుక్త ప్రకటన జారీచేస్తారు.

థాపాకు పౌరసన్మానం

నేపాల్ ప్రధాని శ్రీ సూర్యబహదుర్ థాపాకు నేడు ఇక్కడకు పౌరసన్మానం ఏర్పాటు చేసారు.

భారత నేపాల్ మధ్య స్నేహసహకారాల పటిష్ఠం ధాలు చిరకాలం కొనసాగాలని శ్రీ మతి ఇందిరాగాంధీ, శ్రీ థాపా ఉభయులూ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు

శ్రీమతి ఇందిరాగాంధీ గౌరవార్థం థాపా నేటి రాత్రి విందు ఏర్పాటు చేసారు.

ఒకే ఈతలో ఆవుకు మూడు దూడలు

మెదక్, ఏప్రిల్ 12

అహిరాబాద్ తాలూకాలోని విలాల్ పురంగ్రామంలో కోలుకాయి రామిరెడ్డికి చెందిన ఆవుఈని మూడు దూడలు పుట్టినవి. ఈ మూడు దూడలు కూడా ఆడవే. ఈనెల 9వ తేదీనాడు ఈ సంఘటన జరిగినది

అగ్నిప్రమాదంలో ఇద్దరి పిల్లలతోసహా ముగ్గురి దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

మెదక్ జిల్లా మూసాయిపేట గ్రామములో నిన్న ప్రమాదవశాత్తు ఒక గుడిసెకు నిప్పులంటుకొని జాలిలో ఉన్న ఒక స్త్రీ ఇద్దరుపిల్లలు మృతి చెందినట్టు నేడు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్త చేరింది. ఆ గుడిసె పూర్తిగా దగ్ధమైనది

రెండు లారీలు ఢీకొనగా ఇద్దరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

నేడు శనివారంనాడు పిఠాపురివద్ద రెండు లారీలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందినట్టు నేడు అక్కడకు చేరింది

నగరంలో నేడు

కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో సాయంత్రం 6 గంటలకు పండిత వెంకటరామ శర్మకు సన్మానం జరుగుతుంది. కుర్తాళం పీఠాధిపతి శ్రీ త్రివిక్రమ రామానందభారతి అధ్యక్షత వహిస్తారు.

ప్రాజెక్టుల నిర్మాణం పద్ధతి పరిశీలనకు నిపుణుల కమిటీ

ప్రభుత్వం యోచిస్తున్నట్టు లోక్‌సభలో ఇరిగేషన్ మంత్రి డాక్టర్ రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

నాలుగవ ప్రణాళికలో కొత్తగా పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టడం జరగదని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 200 పైగాగల ప్రాజెక్టులను పూర్తి చేసే కార్యక్రమంపైనే ప్రభుత్వం తనదృష్టి కేంద్రీకరిస్తుందని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ నేటి మంత్రి డాక్టర్ కె ఎల్ రావు నేడు లోక్‌సభలో చెప్పారు

ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయితే మరి 250 లక్షల ఎకరాలకు నీరు లభిస్తుందని తమ శాఖపద్దులపైచర్చ జరుగుతున్న సమయంలో జోక్యం చేసుకుంటూ ఆయన చెప్పారు

ఇరిగేషన్ సౌకర్యాలలో బాగా వెనుకబడి ఉన్న మధ్యప్రదేశ్ మా కొంతవరకు మహారాష్ట్రమకూడా దాని నుండి మినహాయించవచ్చని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యం లభించిన అనంతరం మన దేశంలో ఇరిగేషన్ సౌకర్యాలు బ్రహ్మాండంగా అభివృద్ధిచెందాయనీ అయితే జనాభా విపరీతంగా పెరగడం వల్ల వ్యవసాయం రంగంలో అధికోత్పత్తి సాధించినప్పటికీ ప్రయోజనం లేకపోయినదని ఆయన వివరించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణపద్ధతిని మెరుగు పరచేవిషయాన్ని పరిశీలించడానికి సాంకేతిక నిపుణులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

1965-66వ సంవత్సరంలో 30లక్షల ఎకరాలకు నీరు లభించేలాచేయాలని 30 లక్షల కిలో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయాలని లక్ష్య నిర్ణయించడం జరిగింది గత వెలకల్లా 20 లక్షల ఎకరాల మేరకు పాగులోకి తీసుకురావడం జరిగింది వర్షాకాలం వచ్చేసరికి పదిలక్షల ఎకరాలన్నా పాగులోకి తీసుకురావడం జరుగుతుంది 20 లక్షల కిలో వాట్ విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి చేయడం జరిగింది ఈ వెలాఖరులో వచ్చేవెలలో మరి 5 లక్షల కిలో వాట్ల విద్యుచ్ఛక్తినిఉత్పత్తిచేయడం జరుగుతుంది

ఇటీవల సంఘర్షణ సమయంలో మనకు రవాణా అవుతున్న విద్యుచ్ఛక్తి ఉత్పాదక పరికరాలను పాకిస్తాన్ స్వాధీన పరచుకొనగలని పక్షంలో లక్ష్యాన్ని చేరడం సాధ్యమయేదని ఆ పరికరాలు ఇంకా పాకిస్తాన్ వద్దనే ఉన్నాయని మంత్రి చెప్పారు

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి సామర్థ్యను పరిమితం చేయడానికి భారీ ఎత్తున కృషి చేయడానికి తమ శాఖ సిద్ధంగా ఉన్నదని అయితే సమృద్ధిగా నిధులు లభ్యం కావాలనీ ఆయన చెప్పారు

ఇరిగేషన్ సౌకర్యాలను వినియోగించుకోవడం లేదనే విమర్శను వ్యతిరేకిస్తూ 1965-66 వ సంవత్సరంలో 160 లక్షల ఎకరాల పాగికు అవసరమైన నీరు సిద్ధంగా ఉండగా దాదాపు 140 లక్షల ఎకరాలకు వినియోగించుకోవడం జరిగినదని ప్రవేశంలో ఎక్కడా అవసర్వల్ప వ్యవధిలో అంతగావునియోగించుకోవడం జరగ లేదనీ ఆయన చెప్పారు

నిర్మాణంపూర్తి అయినవి 60 ప్రాజెక్టులు కాక నిర్మాణంలో ఉన్నది 200 ప్రాజెక్టులనీ అవి పూర్తి కావడానికి వేయికోట్ల రూపాయలు అవసరమనీ ఆయన చెప్పారు. ప్రతిసంవత్సరం 200 కోట్ల రూపాయలను వాటికి కేటాయించగలిగితే ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం 250 లక్షల ఎకరాలను కొత్తగా పాగు బడికితేవచ్చని ఆయన చెప్పారు

1950 నుండి 1976వ సంవత్సరం వరకూ ఆహారోత్పత్తి 8 కోట్ల టన్నులు పెరగగా జనాభా 12 కోట్లు పెరిగినదని ఆయన చెప్పారు

1980వ సంవత్సరానికిల్లా 6 కోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే దశకు చేరాలని డాక్టర్ కె.ఎల్.రావు చెప్పారు.

"మద్యనిషేధ పథకం అమలుకు తగిన అవకాశం ఇవ్వలేదు"

న్యాయమూర్తి చేక్‌చంద్ విమర్శ

అహ్మదాబాద్, ఏప్రిల్ 12 (పిటిఐ)

దేశంలో మద్యనిషేధం అమలుకు సరియైన అవకాశం కలిగించనందుకు మద్య నిషేధ విచారణ సంఘం అధ్యక్షుడు న్యాయమూర్తి చేక్ చంద్ నేడువిచారం వెలిబుచ్చారు

మద్యనిషేధానికి వ్యతిరేకించే వారు ఈ పథకం అమలులోకి రాకముందే ఈ పథకాన్ని వీరు జారిపోయేట్టు చేసారని ఆయన విమర్శించారు

మద్యనిషేధ వారోత్సవాల సందర్భంలో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ జస్టిస్ చేక్ చంద్ పై విధంగా అన్నారు.

మద్యనిషేధ విచారణ సంఘం నివేదిక రెండవభాగం త్వరలో ప్రచురిస్తారని ఆయన వెల్లడించారు

1964 సంవత్సరం ఆగస్టులోనే ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినప్పటికీ కొన్ని కారణాలవల్ల ప్రచురణ ఆలస్యమయినదని ఆయన చెప్పారు

కొన్ని రాష్ట్రాలలో పరిస్థితులను గురించి కొన్ని కొత్త విశేషాలు ఈ నివేదికలో ఉన్నాయని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో జరిపిన చర్చల వివరాలు కూడా ఈ నివేదికలో ఉన్నాయని ఆయన చెప్పారు

కొన్ని చట్టాలు, మన సంఘ చైతన్యాన్ని బట్టి అవసరమైన స్థాయికంటె తీవ్రమైనవి కావచ్చు ఒక దశలో ఆచరణసాధ్యంకానివిగా గోచరించవచ్చు అయినప్పటికీ ఈ చట్టాలను క్రమంగా అమలు జరుపుట తప్పదనీ. ఈ విధంగా అమలుచేసేపక్షంలో ఫలితాలు ప్రోత్సాహకరంగానే ఉంటాయని చెబుతూ శ్రీ చేక్ చంద్ బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని ఉదహరించారు

పైనికులు ధైర్యం సాహసం పెంపొందించడానికి మత్తుపదార్థాలు అనవసరమని మత్తుపదార్థాలవల్ల వైతికస్థాయి సామర్థ్యం తగ్గిపోతుందని శాస్త్రజ్ఞులు వైద్యులు నిరూపించారని చెబుతూ ఇందుకు ఉదాహరణగా జర్మన్లతో పోరాడి ఫ్రాంచైనా కన్నా ఓడిపోయినసందర్భాన్ని రెండవ ప్రపంచయుద్ధంలో హాకొలులులో అమెరికన్ల ఘోరపరాజయాన్ని జస్టిస్ చేక్ చంద్ పేర్కొన్నారు.

పర్కాల్ నాయబ్ తాసిల్దారు సస్పెన్షన్

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, ఏప్రిల్ 12

దుష్ప్రవర్తనకు గాను పర్కాల్ నాయబ్ తాసిల్దారును జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్టు తెలుస్తున్నది

నాయబ్ తాసిల్దారు ఒక గ్రామానికి వ్యాయపునకు వెళ్ళి అక్కడ ఒక స్త్రీ పట్ల అక్రమంగా ప్రవర్తించాడని, పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారని తెలుస్తున్నది.

తోర్నాల గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణశిబిరం

మెదక్, ఏప్రిల్ 12

దుబ్బాక సమితి బాకులోని తోర్నాల గ్రామంలో గతనెల 29వ తేదినుండి 81వ తేదీ వరకు మూడు రోజులపాటు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు తోర్నాల గ్రామ సర్పంచ్ శిబిరాన్ని ప్రారంభిస్తూ శిబిరం లక్ష్యాలు ఆశయాలను వివరించారు బాకు బ్లాకులోని విస్తరణాధికారులు వ్యవసాయము, పశుపోషణ ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ మొదలైన విషయాలను గ్రామ సహాయకులకు బోధించారు

శ్రీ పోట్టు ఎరుపుల సహయోగంపై వివిధ లేవెల్ నర్సరీ ప్రయోగాలు జరిపారు. సాంఘిక విద్యా విషయాల అధ్యక్షత జరుగు శ్రీ యం. బాల్ రెడ్డి వందన సమర్పణ చేసారు.

క్రమంగా ఆటో రిక్షాలు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (యు.యస్.ఐ)

రిక్షాలను నడిపే వృత్తిపై బ్రతికే వారి సంఖ్య పెరగడం పట్ల నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు ఆందోళన ప్రకటించారు

రిక్షా లాగే వారి స్థితి గతులు దుర్భరంగా ఉన్నవనీ వారు చాలా మంది రిక్షా వాళ్లు హీనమైన జీవితం గడుపుతున్నారనీ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

రిక్షా జెర్సీల సంఖ్య 1965 సంవత్సరంలో 60 లక్షల వరకు ఉంటుందని, స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో వీరి సంఖ్య ఇందులో ఐదవ వంతు మాత్రమే ఉండేదని డాక్టర్ లోహియా అన్నారు.

రిక్షావారి స్థితిగతులపై నేడు సభలో అరగంట పేపు చర్చ జరిగింది

రిక్షావారిస్థితిగతులు తెలుసుకోవాలంటే కార్మిక మంత్రి, కార్మిక ఉపమంత్రి ఒక వెల రోజుల పాటు రిక్షా లాగాలని డాక్టర్ లోహియా సూచించారు.

కార్మిక ఉపమంత్రి శ్రీ పానవాజ్ జాన్ చర్చకు సమాధానమిస్తూ రిక్షావారి హీనమైన పరిస్థితులను గురించి ప్రభుత్వానికి తెలుసునన్నారు. ఆటో రిక్షాలను ప్రవేశపెట్టడంద్వారా ఇప్పటి సాములు రిక్షాలను క్రమేణా తొలగించాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టు ఆయన వివరించారు.

రిక్షాలుండి లాగడంవల్ల డాక్టర్ లోహియా వర్ణించినంతగా ఆరోగ్యానికి హాని కలగదని ఉపమంత్రి అన్నారు. ఆరోగ్య డైరెక్టర్ జనరల్ అభిప్రాయంకూడా ఇదేనని ఆయనవివరించారు సరైన ఆహారంలేక, జీవితస్థితిగతులు సక్రమంగాలేక రిక్షావారి ఆరోగ్యందెబ్బతింటున్నదని ఉపమంత్రి అన్నారు.

సందర్శించండి
విజై నివాస్
అపర్యాప్తమైన
బోర్డింగ్, లాడ్జింగ్, రెస్టారెంట్
ట్రైవే ట్రాఫిక్ ఆంక్షన్ ఐలండ్
సేవక్ రోడ్, హైదరాబాద్ (సాంబల్లి సేవకు అతి చేరువ)
త్వరలో ప్రారంభమవుతుంది

10వ దిగ్విజయ సంయుక్త వారం!

దీపక్ * అజంతా
హైదరాబాద్ సికిందరాబాద్
రోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-30
శ్రీనివాస్-వరంగల్

గది నుంచి గదికి రాలీఫాన్ తీసుకువెళ్లడం ఎందుచేత సులభం?



దానికి ఒకే జవాబు—అది తక్కువ బరువైనది!

ఏ ఇతర ఫాన్ కన్నా అది తక్కువ బరువైనది

రాలీఫాన్ యొక్క బరువు 8 కి. గ్రా. మాత్రమే వుంది. ఒక చలమ నుండి ఇంకొక స్థలమునకు తీసుకు వెళ్లుటకు, ఏ ఇతర ఫాన్ కన్నా, తేలికగా, సులభంగా వుంటుంది. అయినా సౌకర్యవంతంగా డిజైన్ చేయబడుట వలన తప్పకుండా రాలీఫాన్ అత్యంత ధృఢంగా వుంటుంది.

ప్రత్యేకమైన హ్యాండిల్

రాలీఫాన్ మోటార్ పైన స్క్రూ చేయబడిన ప్రత్యేకమైన హాండిల్‌తో అమర్చబడినది, అందుచేత దానిని మీకు కావలసిన చోట-మీ ఆఫీస్లో అంతా, చల్లని, హాయికరమైన గాలి కొరకు పెట్టుకో వచ్చును.

ఉత్తమమైన పనికి, సురక్షితంగా తిరుగుటకు, నిశ్శబ్దమైన పనిచేయుటకు, ఆకర్షణీయమైన నిర్మాణమునకు, రాలీఫాన్ మీరు కొనుటకు ఉత్తమమైనది!

ఇవి మాత్రమే కాదు మరియు అందమైన మెష్‌తో రాలీఫాన్ మరియు ఎక్స్‌హాస్ట్ ఫాన్.

రాలీఫాన్‌లను గురించి ఉచితమైన, ఆకర్షకమగు రంగు చిత్రములు కొరకు ఈ కూపనును నింపి పోస్టు ద్వారా రాలీకా ఇండియా లిమిటెడ్, 21, రేసిన్ స్ట్రీట్, బొంబాయి-1 కు వ్రాయండి. 53

పేరు _____
ఎడ్రెస్ _____

నిర్మాణమందలి లోపములకు, ప్రతి రాలీఫాన్‌కు 2 సంవత్సరముల గ్యారంటీ ఇవ్వబడునని మరువ మందుకోండి.

చల్లని, హాయికరమైన గాలి కొరకు

రాలీఫాన్

రాలీ గ్రూప్ యొక్క ఉత్పత్తి.

Remove 1-RFN-102 72.

ఆంధ్రప్రదేశ్‌లో పంపిణీదారులు:
వర్క్ ఇంజనీరింగ్ కంపెనీ, 144 రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్, ఫోన్ : 73458

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 16, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.